ప్రజాశక్తి

మంగళవారం 29 ఆగస్టు 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

ఎసిబి వలలో ఎపిపి, కానిస్టేబుల్

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : కృష్ణాజిల్లా మచిలీపట్నం జెఎఫ్‌సిఎం ఎక్సైజ్ కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కార్యాలయంలో సోమవారం అవినీతి నిరోధక శాఖ అధికారులు (ఎసిబి) దాడులు నిర్వహించారు. కృష్ణాజిల్లా మచిలీపట్నంనకు చెందిన వర్రే మురళీకష్ణకు, ఆయన భార్యకు మధ్య ఉన్న వరకట్నం, గహ హింస వివాదాలు ఉన్నాయి. దీంతో ఆయన భార్య మచిలీపట్నంలోని మహిళా పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేసింది. స్టేషన్ ఎస్‌హెచ్‌ఒ సిఆర్ నెంబర్ 46/2022 అండర్ సెక్షన్ 498ఎ ఐపిసి సెక్షన్ 3, 4 ఆఫ్ డిపి యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. ఆ తర్వాత పెద్దలు, న్యాయవాదుల సమక్షంలో రాజీ కుదుర్చుకొని కోర్టులో ఫిర్యాదుదారుపై పెండింగ్‌లో ఉన్న కేసును పరిష్కరించుకోవాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులో అడ్వాన్సు పిటీషన్ ఇచ్చేందుకు, తుదుపరి కేసులో సాక్షులను గివనప్ చేసేందుకు మచిలీపట్నం జెఎఫ్‌సిఎం ఎక్సైజ్ కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జరబల విజయలక్ష్మి ఫిర్యాదుదారుడు నుండి రూ.90 వేలు లంచంగా డిమాండ్ చేశారు. దీంతో ఫిర్యాదిదారుడు ఎసిబి అధికారులను ఆశ్రయించాడు. దీనిపై కేసు నమోదు చేసుకున్న అధికారులు సోమవారం ఆమె కార్యాలయంపై విజయవాడ రేంజ్ అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు చేశారు. విజయలక్ష్మి ఆదేశం మేరకు మచిలీపట్నంలోని ఎస్‌ఇబి పోలీసుస్టేషన్ కోర్టు కానిస్టేబుల్ బాణవతు బాలకష్ణ ఫిర్యాదిదారుడు వద్ద నుండి రూ.90 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. విజయలక్ష్మిని, కానిస్టేబుల్‌ను అవినీతి నిరోధక శాఖ ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపరచనున్నారు.

అడకత్తెరలో పోకచెక్క!

- అభివృద్ధి పనుల లక్ష్య సాధనకు అధికారులపై ఒత్తిడి
- సకాలంలో నిధులు అందక నిరాకరిస్తున్న కాంట్రాక్టర్లు
- విఆర్ఎస్ తీసుకున్న ఆర్‌డబ్ల్యుఎస్ జిల్లా అధికారి

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

ప్రభుత్వశాఖలకు సంబంధించి కొందరు జిల్లా అధికారుల పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలా మారింది. కాంట్రాక్టర్లకు బిల్లు చెల్లింపులో జరుగుతున్న జాప్యం అభివృద్ధి పనులపై ప్రభావం చూపుతోంది. ఈ కారణంతోనే నిర్ధేశించిన పనుల లక్ష్య సాధనలో వెనుకబడ్డామనే సంజాయిషీ ఇచ్చుకున్నా జిల్లా ఉన్నతాధికారులు సంతృప్తి చెందని పరిస్థితిలో తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. ఈ ఒత్తిడిని భరించలేక ఆర్‌డబ్ల్యుఎస్ జిల్లా అధికారి ఎం.వి.ఎస్.ఎన్ రాజు విఆర్ఎస్ తీసుకుని వెళ్లిపోయారని సంబంధితశాఖలో చర్చ జరుగుతోంది.

ఎం.వి.ఎస్.ఎన్ రాజు సంబంధిత శాఖలో జిల్లా అధికారిగా మచిలీపట్నంలో కొనసాగుతూనే, డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా గుడివాడ కార్యాలయం నుంచి బాధ్యతలను నిర్వహిస్తున్నారు. ఈ శాఖ నుంచి జలజీవన్ మిషన్ ప్రాజెక్టు పనులు, జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాలకు, గృహ అవసరాలకు నీటి సరఫరాకు సంబంధించి జిల్లాలో వందల కోట్ల రూపాయల పనులు జరుగుతున్నాయి. పూర్తయిన వర్కులకు సంబంధించి బిల్లుల చెల్లింపులు సకాలంలో జరగకపోవడంతో టెండరు దక్కించుకున్న కాంట్రాక్టర్లు మిగిలిన పనులు చేయడానికి వెనుకంజ చేస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్య సాధనకు అనుగుణంగా పనులు ముందుకు సాగడం లేదు. జిల్లా అధికారులు నిర్వహించే వారాంతపు సమీక్షల్లో ఎటువంటి పురోగతి ఉండటం లేదని తెలుస్తోంది.

కత్తిమీద సాము !

జిల్లా పునర్విభజన తర్వాత ఆర్‌డబ్ల్యుఎస్‌లో గుడివాడ డివిజనల్ కార్యాలయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరే జిల్లా అధికారిగా అదనపున బాధ్యతలు నిర్వహించాల్సి వస్తోంది. ఏకకాలంలో రెండు ప్రాంతాల్లో రెండు రకాల బాధ్యతలు నిర్వహించడం కష్టంగా మారిందని, రెండు ప్రాంతాల్లోని కార్యాలయాల్లో పనుల సమీక్షకు మచిలీపట్నం, గుడివాడ మధ్య తిరగడానికే ఎక్కువ సమయం పడుతోందని చెబుతున్నారు. సంబంధితశాఖలో పూర్తయిన పనులకు సకాలంలో బిల్లులు అందక కాంట్రాక్టర్లు మిగిలిన పనులు చేయడానికి ముఖం చాటేస్తున్నారు. పనుల్లో పురోగతి లేకపోవడంతో ప్రతి వారం జరిగే సమీక్షల్లో ఉన్నతాధికారులు నుంచి ఒత్తిళ్లు ఎదురవుతున్నాయి. దీంతో ఈ బాధ్యతలు కత్తిమీద సాములా మారిన నేపథ్యంలోనే రాజు 20 రోజుల క్రితం విఆర్ఎస్‌కు అర్జీ పెట్టుకున్నట్లు తెలుస్తోంది.

గతంలో సుదీర్ఘకాలం సెలవుపై హౌసింగ్ పీడీ

జగనన్న కాలనీల్లో ఇళ్ల స్థలాలు పట్టాలు పంపిణీ అయిన సందర్భంలోనూ గృహ నిర్మాణ సంస్థ అధికారులు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నారు. ఈ కాలనీల్లో మెరకపనులు పూర్తవ్వకపోవడం, మౌలిక వసతులు సమకూరకపోవడంతో లబ్ధిదారులు గృహ నిర్మాణానికి ఆసక్తి చూపలేదు. గృహ నిర్మాణాలపై జరిగే సమీక్షలో ఉన్నతాధికారులు ఒత్తిళ్లు ఎక్కువయ్యాయనే కారణంతో సంస్థ పీడీ సుదీర్ఘకాలం సెలవుపై వెళ్లిపోయారు. ఆయన సెలవుపై వెళ్ళిన తర్వాత ఇప్పటి వరకు ఆ బాధ్యతలను ఇతరశాఖల అధికారులకు అదనంగా కేటాయిస్తున్నారు.

విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద సిపిఎం వినూత్న నిరసన

ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్ : పెరిగిన విద్యుత్ సర్దుబాటు ఛార్జీలు, స్మార్ట్ మీటర్లు, వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యావసరాల ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా సోమవారం సిపిఎం ఆధ్వర్యాన నిరసన వ్యక్తం చేశారు. విజయవాడ అజిత్ సింగ్ నగర్ విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ధర్నా చేసి సమరభేరి కార్యక్రమం నిర్వహించారు. విద్యుత్ బిల్లులను దహనం చేశారు. నిత్యావసర వస్తువులను ప్రదర్శిస్తూ వినూత్న నిరసన తెలిపారు. స్థానిక కాలనీవాసులు, ప్రజలు ఈ ఆందోళనలో భాగస్వాములయ్యారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ అదాని, అంబానీ, కార్పొరేట్లకు (మిగతా 6లో)

విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద వినూత్న నిరసనతో బాబూరావు తదితరులు

అమరుల స్ఫూర్తితో మరో విద్యుత్ ఉద్యమం : నేతల పిలుపు

వార్తలు లోపలి పేజీల్లో

పేద విద్యార్థులకు ఉన్నత విద్యే లక్ష్యం

- విద్యా దీవెనలో కలెక్టర్లు డిల్లీరావు, రాజాబాబు
- ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో రూ.54.19 కోట్లు జమ

ప్రజాశక్తి - విజయవాడ, కలెక్టరేట్ (కృష్ణా) : ప్రతి పేద విద్యార్థికీ ఉన్నత విద్యను అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం జగనన్న విద్యా దీవెన అమలుచేస్తోందని ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల కలెక్టర్లు ఎస్.డిల్లీరావు, పి.రాజాబాబు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి సోమవారం చిత్తూరు జిల్లా నగిరిలో జగనన్న విద్యా దీవెన పథకం ద్వారా ఫీస్ రీయంబర్సుమెంట్‌ను విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేసిన కార్యక్రమాన్ని విజయవాడలోని కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు ప్రజా ప్రతినిధులతో కలిసి వీక్షించారు. అలాగే కష్ణాజిల్లా మచిలీపట్నం కలెక్టరేట్‌లోని విసీ హాల్ నుండి జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు పలు శాఖల అధికారులతో పాల్గొన్నారు. అనంతరం ఎన్‌టిఆర్ జిల్లాకు సంబంధించి 35,041 మంది విద్యార్థులకు చెందిన 31,947 మంది తల్లుల ఖాతాల్లో 28 కోట్లా 83 లక్షల 79 వేల 851 రూపాయలను జమ చేశారు. అలాగే కృష్ణాజిల్లాకు సంబంధించి 30,602 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ. 25.35 కోట్లను విద్యా దీవెన కింద జమ చేశారు. విద్యార్థులకు ఫీస్ రీయంబర్సుమెంట్ చెక్‌ను అందజేశారు.విజయవాడలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు వర్ధన్, పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాస్, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్లు అవుతూ శ్రీ శైలజ రెడ్డి, బెల్లం దుర్గ, కార్పొరేషన్ చైర్మన్లు అడపా శేషు, ఎం.శివరామ కష్ణ, తోలేటి శ్రీకాంత్, మనోజ్ కొఠారి, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ గౌస్ మొహిద్దీన్, సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ బి.వి.విజయభారతి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రుక్మాంగదయ్య పాల్గొన్నారు. మచిలీపట్నంలో జడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, సోషల్ వెల్ఫేర్ డిడి షేక్ షాహిద్ బాబు, బీసీ కార్పొరేషన్ ఈడీ ఏ.శ్రీనివాస రావు, గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫణి ధూర్జటి, మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ షంసున్నీసా బేగం పాల్గొన్నారు.



విజయవాడ, మచిలీపట్నంలో విద్యా దీవెన పంపిణీ చేస్తున్న కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు

(ప్రధాన వార్త మెయిన్ పేజీలో)

అజయ్‌కుమార్ కుటుంబానికి న్యాయం చేయాలి

మెడికల్ రిప్‌ల నిరసన, ర్యాలీ

ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్ : ఐపిసిఎ లాబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ అనే మందుల కంపెనీలో మెడికల్ రెప్రజెంటేటివ్‌గా తొమ్మిదేళ్ల నుండి పనిచేస్తున్న కెల్లా అజయ్ కుమార్‌ను మానసికంగా వేధించి ఆయన మరణానికి కారణమైన జోనల్ మేనేజర్ తపన్ కుమార్ పాండ్యాపై చర్యలు తీసుకోవాలని పలువురు మెడికల్ రిప్‌లు డిమాండ్ చేశారు. సుమారు 200 మందికిపైగా మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్‌లు న్యూ రాజరాజేశ్వరి పేట అమరావతి కాలనీ మూడో లైన్లోని స్థానికులతో కలిసి కంపెనీ యాజమాన్యం ముందు నిరసన తెలిపారు. అజయ్‌కుమార్ మట్టి ఖర్చుల నిమిత్తం లక్ష రూపాయలు ఇవ్వాలని, ఆయన కుటుంబానికి రూ.50 లక్షలు నష్ట పరిహారంగా ఇవ్వాలని, జోనల్ మేనేజర్ పాండ్యాని తక్షణం ఉద్యోగంలోంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై స్పందించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి యువి.కృష్ణయ్య, సిఐటియు రాష్ట్ర నాయకులు సిహెచ్.బాబూరావు, సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి భూపతి రమణరావు, సిఐటియు సెంట్రల్ సిటీ అధ్యక్ష (మిగతా 6లో)

ఆకట్టుకున్న వాయిద్య సమ్మేళనం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : శాస్త్రీయ సంగీత పరిరక్షణకు , భవిష్యత్తు తరానికి తెలిపేందుకు ఆవిర్భావించిన శ్రీ సుబ్రహ్మణ్య మహతి సంగీత సమితి నెలవారీ కార్యక్రమంలో భాగంగా స్టార్ హాస్పటల్స్ ఆధ్వర్యంలో సత్యనారాయణపురంలోని శివరామకృష్ణ క్షేత్ర ప్రాంగణంలో చిట్టా కార్తీక్ వీణా వాదనం, గాయత్రి విభావరి, వయోలిన్ వాయిద్య సమ్మేళనం సంగీత శ్రోతలను మంత్ర ముగ్ధుల్ని చేసింది. వీరి వాయిద్య సమ్మేళనం సునాదంతో సుస్వరాల స్వరాల జల్లును వర్షింప చేసింది.

స్పందనలో మూడు అర్జీలు

అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-గంపలగూడెం : సోమవారం స్థానిక రెవిన్యూ కార్యాల యంలో జరిగిన స్పందనలో 3 అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ జి.బాల కృష్ణారెడ్డి తెలిపారు. గంపల గూడెం గ్రామం ఎస్‌సి, బిసి కాలనీలో గల ఎంపిపి స్కూలు ఆవరణలో ఉన్న ఆక్రమణలను తొలగించాలని, ఎస్‌ఎంసి చైర్మన్ అర్జీ ఇచ్చినట్లు తెలిపారు. గ్రామానికి చెందిన మీసాల నాగేశ్వరరావు విద్యుత్ షాక్‌తో తన గేదె మతి చెందిందని, దానికి పరిహారం వచ్చేలా చర్యలు చేపట్టాలని కోరినట్లు తెలిపారు. అలాగే పాత స్టేట్ బ్యాంకు సందులో గల కెఎన్‌జి కె.గోపాలకృష్ణ ఇంటి వద్ద బావి వరదనీరుతో నిండిపోతుందని, ఆ నీటిని తమ బావిలోకి రాకుండా చర్యలు తీసుకోవాలని అర్జీలు వచ్చినట్లు బాలకష్ణ వివరించారు.

కొండముచ్చు దాడిలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - వత్సవాయి : కొండముచ్చు దాడిలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని ఇందుగుపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఆ గ్రామానికి చెందిన పెద్దపోగు సామెల్ తండ్రి రంగయ్య (60) ఆదివారం గ్రామంలో ముత్యాలమ్మకు సంబరాల సందర్భంగా డప్పు కొట్టడానికి వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా కొండముచ్చు ఒక్కసారిగా అతనిపై దాడి చేసింది. మెడకు, తలకు, తీవ్ర గాయాలు కావడంతో జగ్గయ్యపేట ప్రభుత్వఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మతునికి భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరూ కుమార్తెలు, ఉన్నారు.

తెలుగు భాషా వారోత్సవాలు

ప్రజాశక్తి - తిరువూరు : తెలుగు భాషా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా మండలంలోని లక్ష్మీపురం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సోమవారం తెలుగులో మాట్లాడటం అనే అంశంపై విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆంగ్ల పదం వాడకుండా మూడు నిమిషాలు తెలుగులో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.హరికష్ణ, ఉపాధ్యాయులు సుజాతకుమారి, పద్మలత, శ్యామల పాల్గొన్నారు.

మైలవరం : తెలుగు భాష వారోత్సవాలను స్థానిక లీలావతి పబ్లిక్ స్కూల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు భరతమాత, గిడుగు రామ్మూర్తి, వేషధారణలతో అలరించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తెలుగు పద్యం తెలుగు వారి సొంతమన్నారు.

ఇసుక డంప్ యార్డ్ వద్ద నిరసన

ప్రజాశక్తి - మైలవరం : వైసిపి ఇసుక దోపిడీకి పాల్పడుతుందని ఆరోపిస్తూ సోమవారం మైలవరంలో ఇసుక డంపింగ్ యార్డ్ వద్ద టిడిపి చేపట్టిన నిరసన కార్యక్రమం ఉద్రిక్తతకు దారి తీసింది. ప్రభుత్వ ఆస్పత్రి వద్ద ఉన్న ఇసుక డంపింగ్ యార్డ్ దగ్గర టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు, తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జి సేవల దేవదత్తులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇసుక రీచ్‌ల వద్ద ధర్నా చేపట్టాలని సంఘటన స్థలానికి చేరుకున్న మైలవరం సిఐ మోహన్ రెడ్డి, పలువురు ఎస్సైలు సూచించారు. ఎంత చెప్పినా వినకపోవడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. పోలీసులకు తెదేపా నాయకులకు గంటకు పైగానే తోపులాట జరిగింది. పోలీసు జులుం నశించాలంటూ తెదేపా నాయకులు నినాదాలు చేశారు. ఎట్టకేలకు దేవినేని ఉమా, సేవల దేవత, తెదేపా నాయకులు పోలీసులు అదుపులోకి తీసుకొని మైలవరం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచి కత్తుపై వదిలిపెట్టారు.

ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ డిల్లీరావు, ఇతర అధికారులు

ప్రజాశక్తి - విజయవాడ : స్పందన కార్యక్రమంలో నమోదైన అర్జీలకు సత్వరమే పరిష్కారం చూపాలని కలెక్టర్ ఢిల్లీరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ ఢిల్లీరావు, జాయింట్ కలెక్టర్ డా.పి. సపంత్ కుమార్, డిఆర్వో కె. మోహన్ కుమార్‌లు స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యలు పరిష్కారం అవుతాయనే ఆశతో అర్జీలు సమర్పిస్తారన్నారు. వాటిని పరిష్కరించాల్సిన భాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రాథమిక దశలోనే అర్జీలకు పరిష్కారం చూపితే పునరావతం అయ్యే అవకాశం ఉండదని కలెక్టర్ ఢిల్లీరావు అన్నారు. స్పందనలో ప్రధానంగా రెవిన్యూ 47, పోలీస్ 11, డిఆర్డీఏ 1, యంఎయుడి 3, వ్యవసాయం 3, విద్య 5, పంచాయితీ రాజ్ 5, ఆరోగ్య శాఖ 2, ఉపాధికల్పన 1, పౌరసరఫరాలు 3, జిల్లా గ్రంధాలయ శాఖ 1, సహకార శాఖ 1, స్కిల్ డావలప్మెంట్ 1, ఇంటర్ మీడియేట్ విద్య 1, దేవాదాయ శాఖ 1, విద్యుత్ శాఖ 1, గనులు భూ గర్భ శాఖ 1, డ్వామా 1, పర్యాటక శాఖ 1, మైనార్టీ 1, రవాణా శాఖ 1, ఏపిఎస్‌ఆర్టిసి 1, హౌసింగ్ 1, బ్యాంకు 1, లకు సంబంధించి అర్జీలు నమోదయ్యాయి. స్థానిక ఎన్. టి. ఆర్. జిల్లా పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం జరిగింది. అడిషనల్ డిప్యూటి పోలీస్ కమీషనర్ (ఎడిసిపి) పి.వెంకటరత్నం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించి బాధితుల నుండి వివిధ సమస్యలు, వినతులను స్వీకరించారు. విజ్ఞప్తులకు సంబంధించి నేరుగా భాదితులతో మాట్లాడారు. దివ్యాంగులు, వద్ధుల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్న ఎడిసిపి జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వార సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓలను సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సోమవారం స్పందన కార్యక్రమం జరిగింది. వివిధ సమస్యలపై వచ్చిన 21 ఫిర్యాదులను కమిషనర్ సంబంధిత విభాగాల అధికారులకు తెలియజేసి సూచించిన గడువులోపు నాణ్యమైన పరిష్కారం అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) కె.వి సత్యవతి, చీఫ్ ఇంజనీర్ యం.ప్రభాకర రావు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా. పి.రత్నావళి, తదితర అధికారులు పాల్గొన్నారు. సర్కిల్ కార్యాలయాలలో జోనల్ కమిషనర్లు నిర్వహించిన స్పందనలో పట్టణ ప్రణాళిక విభాగంనకు సంబంధించి ఒక అర్జీ, ఇంజినీరింగ్ విభాగంనకు సంబంధించి రెండు అర్జీలు వచ్చాయి. మిగిలిన సర్కిల్స్‌లో అర్జీలు రాలేదని జోనల్ కమిషనర్లు తెలిపారు.

అర్హులే వక్ఫ్ బోర్డు సభ్యులుగా ఉండాలి


మాట్లాడుతున్న ప్రముఖ న్యాయవాది, మాజీ వక్ఫ్ బోర్డు సభ్యులు మొహ్మద్ అల్తాఫ్ హుస్సేన్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎంతో ప్రతిష్టాత్మకమైన వక్ఫ్ బోర్డు ఆస్తుల పరిరక్షణకు సంబంధించి వక్ఫ్‌బోర్డులో అనుభవం, అర్హత, ఉన్న వారిని మాత్రమే నియమించాలని అపుడే వక్ఫ్‌భోర్డు ఆస్తులకు రక్షణ ఉంటుందని ముస్లిం నేత, వక్ఫ్ బోర్డు మాజీ సభ్యులు, ప్రముఖ న్యాయవాది మొహమ్మద్ అల్తాఫ్ హుస్సేన్ అన్నారు. అరండల్‌పేటలోని సోనోవిజన్ వద్ద గల తన కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వక్ఫ్‌బోర్డులో జిఒలు ఇచ్చే ముందు సరిచూసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జివోపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే వక్ఫ్‌బోర్డులో రాజకీయ ప్రాధాన్యత కలిగిన వ్యక్తులను నియమించడం కన్నా, వక్ఫ్‌బోర్డుపై అనుభవం, అర్హత, అవగాహన ఉన్న వారిని నియమించాలన్నారు. బోర్డుకు ప్రత్యేక అధికారిగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జివో రద్దు మైనారిటీ వ్యవహారాల శాఖ పనితీరుకు అద్దంపడుతుందన్నారు. ఒక ప్రత్యేక జివో విడుదల చేసినపుడు సమగ్రంగా ఎందుకు పరిశీలించలేదని ఆయన ప్రశ్నించారు. వక్ఫ్ బోర్డుతో ప్రభుత్వం ఇచ్చిన జివో రద్దు కావడం ఇతే తొలిసారి అన్నారు. ఇంతకుముందు ప్రత్యేక అధికారులు ఈజివోతోనే విధులు నిర్వహించాలన్నారు. ప్రత్యేక అధికారి నియామకపు జివో రద్దు వల్ల మైనార్టీల మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. పాత బోర్డు పదవీకాలం ముగిసి ఆరు నెలలు కావస్తున్నా ఇప్పటి వరకు బోర్డు ఎందుకు వేయలేదని ప్రశ్నించారు. ఆస్తుల సంరక్షించే వ్యక్తులకు మాత్రమే సభ్యులుగా చేర్చాలన్నారు. వక్ఫ్ బోర్డు సిఇవోను కూడా శాశ్వతంగా నియమించాలన్నారు.

అర్హులను ఓటర్లుగా నమోదు చేయండి

- కమిషనర్ డి. బాలకృష్ణ

సూచనలిస్తున్న కమిషనర్ డి.బాలకృష్ణ

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు నగర పంచాయతీ పరిధిలో జనాభాకు తగ్గట్టుగా యువతను ఓటర్లుగా నమోదు చేసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని ఎన్నికల అధికారులకు కమిషనర్ బాలకృష్ణ సూచించారు. ఎన్నికల అధికారులు, సూపర్ వైజర్లు, బూత్ లెవెల్ అధికారులతో సోమవారం అయన తన కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అర్హులైన వారందరినీ ఓటర్లుగా నమోదు చేయాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఓటర్ల జాబితా రూపొందించడంలో బి.ఎల్.ఓలు తమకు కేటాయించిన పరిధిలో డోర్ టు డోర్ సర్వేను ఖచ్చితంగా నిర్వహించి , ఒక డోర్ నెంబరుపై ఎక్కువమంది ఓటర్లు నమోదు అయి ఉంటే పూర్తి స్థాయిలో విచారించి పై వివరాలను సంబధిత ఫార్మ్ ద్వారా ఆఫీస్ కు సమర్పించ వలసిందిగా కమిషనర్ సూచించారు. నగర పంచాయితీ పరిధి లోని ఓటర్లు – జనాభా నిష్పత్తి, లింగ నిష్పత్తి, కొత్త ఓట ర్ల నమోదు, వివిధ క్లయిముల పరిష్కరించేలా దష్టి సారించాలని ఆదేశించారు.

వైన్స్‌షాపు వద్ద మళ్లీ ఘర్షణ

మద్యం మత్తులో రెండు గ్రూపుల గొడవ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి – ఈలప్రోలు రహదారిలో ప్రభుత్వ మద్యం దుకాణం వద్ద మళ్లీ ఘర్షణ జరిగింది. ఆదివారం రాత్రి 10 గంటల సమయంలో ఈలప్రోలుకు చెందిన రెండు వర్గాలు మద్యం మత్తులో గొడవపడ్డాయి. తన స్నేహితులతో ఎందుకు గొడవ పడుతున్నావని అడిగిన యువకుడి మెడపై మద్యం మత్తులో ఉన్న యువకుడు మద్యం సీసాతో దాడిచేశాడు. తీవ్రంగా గాయపడిన యువకుడిని ఇబ్రహీంపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. సోమవారం మధ్యాహ్నం బాధితుడు ఇబ్రహీంపట్నం పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మూడు నెలల క్రితం ఇదే వైన్‌షాపు వద్ద జరిగిన ఘర్షణ జరిగిన విషయం తెలిసిందే.!

ఉదయభానుకు శుభాకాంక్షలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : తిరుమలతిరుపతి దేవస్థానం పాలకవర్గ సభ్యులుగా ఎన్నికైన సందర్భంగా ప్రభుత్వ విప్ సామినేని ఉదయ భానుకు నియోజకవర్గ ముస్లిం మైనార్టీ సోద రులు శుభాకాంక్షలు తెలిపారు.

2 నుంచి 'ఆడుదాం ఆంధ్ర'

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం క్రీడలు ప్రోత్సహించడంలో భాగంగా అక్టోబర్ 2 నుంచి 9వ తేదీ వరకు జరుగు 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమంలో క్రికెట్, బాడ్మింటన్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో క్రీడల మ్యాచ్‌లను జగ్గయ్యపేట జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించబడునని క్రికెట్, వాలీబాల్, కబడ్డి, ఖోఖో క్రీడలు నియోజకవర్గ స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు విలువైన బహుమతులుంటాయని తెలిపారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బెజవాడ బార్ అసోసియేషన్‌లో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న తగరం కిరణ్ బాబుపై అక్రమంగా కేసు నమోదు చేయడంపై జిల్లావ్యాప్తంగా న్యాయవాదుల విధుల బహిష్కరణకు పిలుపునిచ్చారు. దీనితో సోమ వారం జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ కాంతారావు, జనరల్ సెక్రెటరీ మెట్టెల ఆంజనేయులు, ట్రెజరర్ కే శ్రీనివాసరావు, సీనియర్ న్యాయవాదులు బి వెంకట రామయ్య, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

గీజర్ అందజేత

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం : కొండపల్లికి చెందిన వైఎస్‌ఆర్సిపి నాయకులు ఆవులూరి వెంకటరామిరెడ్డి తన జన్మదినాన్ని దివ్యాంగుల మధ్య నిరాడంబరంగా పుట్టినరోజు జరుపు కున్నారు. తన 43వ జన్మదిన సందర్భంగా కొండపల్లి లోని శ్రీ విద్యా సేవా సంస్థలో దివ్యాంగుల మధ్య కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పిల్లల కోసం వేడినీళ్ల గీజర్ బహుకరించారు. ఈ కార్యక్ర మంలో వెంకట్రామిరెడ్డి భార్య కావ్య, 28వ వార్డ్ కౌన్సిలర్ బాడిస నాగరాజకుమారి (కౌసరా బేగం), చందా చంటి ,కొమ్మూరు కష్ణ కుమారి, సంస్థ నిర్వాహకులు బెనర్జీ, పాల్గొన్నారు.

ఇళ్ళ రిజిస్ట్రేషన్ల సాధన నూతన కమిటీ ఏర్పాటు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఇల్లు, పట్టాలు రిజిస్ట్రేషన్ల సాధన కమిటీ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని సిపిఎం కార్పొరేటర్ బోయి సత్యబాబు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఓ కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కే. సూరిబాబు, కార్యదర్శిగా పి రాజు మరో 20 మంది సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది. వెంటనే డీడీలు చెల్లించిన పేదలకు టిట్కో ఇల్లు ఆపగించాలని డిమాండ్ చేశారు. జగనన్న కాలనీలు నగరానికి ఐదు కిలోమీటర్లు పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములను సేకరించి ఇల్లు నిర్మించి ఉచితంగా ఇవ్వాలని, కొండ ప్రాంతాలు మరియు రెవిన్యూ ప్రాంతాల ఇళ్ల పట్టాలను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నగర కార్యదర్శి గాదె ఆదిలక్ష్మి, సిఐటియు నగర అధ్యక్షులు జి. వెంకట్రావు, సిఐటియు నగర కార్యదర్శి ఇవి నారాయణ పాల్గొన్నారు.

నూతన కమిటీతో కార్పొరేటర్ బోయి సత్యబాబు

కబ్జాదారుల నుంచి కాపాడండి

మడిచర్ల అటవీ భూముల్లో రైతుల నిరసన

నిరసన తెలియజేస్తున్న రైతులు

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్: అటవీశాఖ నిర్లక్ష్యం, రెవిన్యూశాఖ అక్రమాలతో మడిచర్ల గ్రామానికి వనరుగా పేదరైతులకు అసరాగా ఉన్న అటవీభూమి కబ్జాదారుల చేతుల్లోకి వెళ్లిపోయిందని, తరతరాలుగా సాగు చేసుకుంటున్న పేదరైతులపై కబ్జాదారులు దౌర్జన్యం చేస్తూ తరిమికొడుతున్నారని సర్పంచ్ ఆజ్మీరా శాంతమ్మ, ఎంపీటీసీ భూక్యాదేవి, కొండపావులూరి రమేష్, పీఏసీఎస్ అధ్యక్షుడు పుట్టా మదన్మోహన్, కృష్ణనాయక్ తదితరులు అగ్రహం వ్యక్తం చేశారు. మడిచర్ల అటవీభూముల్లో పేద రైతులతో కలిసి సోమవారం నిరసన తెలుపుతూ తమకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు. మడిచర్ల గ్రామానికి 3929.70 ఎకరాల సాగు భూమి అందులో 2319.11 రెవిన్యూ భూమి, ఆర్ఎస్ నెం.1 లో 1610.59 ఎకరాల అటవీభూమి ఉందని ఇందులోనే గెజిట్ నోటిఫికేషన్లో 952 ఎకరాలు అటవీభూమిగా నమోదైందని తెలిపారు. కానీ ఇప్పటి సర్వే పరిస్థితుల్లో అటవీభూమి అనేది లేదనే విధంగా అటవీశాఖ నిర్లక్ష్యం వహిస్తోందని, రైతులు అడిగినా సమాధానం చెప్పట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం జరుగుతున్న భూసర్వే వల్ల తరతరాలుగా భూమిని సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల పేదప్రజలకు అన్యాయం జరుగుతుందన్నారు. రెవెన్యూ సిబ్బంది అక్రమంగా గ్రామంతో సంబంధం లేకుండా హైదరాబాద్, బొంబాయి తదితర ప్రాంతాల్లో నివసిస్తున్న బడా కబ్జాదారులకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చి వేయడంతో ఎప్పటినుండో సాగు చేసుకుంటున్న పేద బలహీనవర్గాల రైతులకు అన్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన పట్టాదారు పాసుపుస్తకాల ఆధారంగా పేద రైతులను భయభ్రాంతులను చేస్తూ తరిమికొడుతున్నారని వాపోయారు. గ్రామంలో మాదిగలపోడు అని పిలవబడే భూమిలో 40 మందికి ఇళ్లస్థలాలు కేటాయించి ఒక్కొక్కరికీ ఐదు సెంట్ల నివాసభూమి, 119 ఎకరాల సాగు భూమి కేటాయించగా బిఫారంగా శిస్తులు కూడా చెల్లించారని, కానీ ఇంత వరకూ ఎటువంటి పట్టాలు ఇవ్వలేదని, తాము కట్టిన రశీదులు చూపిస్తూ గొరిపర్తి నాగమ్మ అనే మహిళ వాపోయింది. అటవీ, రెవిన్యూ శాఖలు సంయుక్తంగా భూసర్వే నిర్వహించి గ్రామానికి వనరైన అటవీభూమికి హద్దులు నిర్ణయించి 952 ఎకరాల అటవీభూమిని విడగొట్టాలని, అక్రమంగా పట్టాదారు పాసుపుస్తకాలు కలిగి ఉన్న కబ్జాదారులను గుర్తించి అవి రద్దు పరచాలని, 80 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న చిన్నసన్నకారు పేద బలహీన వర్గాల రైతులకు ఇవ్వకుండా కబ్జాదారులకు పట్టాదారు పాసుపుస్తకాలు ఎలా ఇచ్చారో విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాలని, సీలింగ్ భూమల్లో 20 సంవత్సరాలకు పైగా సాగు చేసుకుంటూ నివాసముంటున్న రైతులకు, పేదలకు పట్టాలు తక్షణం మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. పేద బలహీన వర్గాలకు ఇళ్లస్థలాలు, సాగు భూమి సర్వే నిర్వహించి తగు న్యాయం చేయకపోతే ఎంత దూరం వెళ్లడానికైనా తాము సిద్ధమని మాజీ సర్పంచ్ శ్రీనునాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు గొరిపర్తి సత్యన్నారాయణ, కంపసాటి యరాజు, గొరిపర్తి శివయ్య, కొమ్ము నాగేసు, కూకటి కనకారావు, తాళం రాజు, పామర్తి మల్లేశ్వరరావు, భూక్యా శ్రీనివాస్, హనుమంతు, శ్రీమన్నారాయణ, సర్పంచ్ అజ్మీరా శాంతమ్మ, ఎంపీటీసీ భూక్యా దేవి, మార్క్ ఫెడ్ కమిటీ చైర్మన్ కొండపావులూరి రమేష్, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు పుట్టా మదన్ మోహన్, మాజీ సర్పంచ్ భూక్యా శ్రీనునాయక్, మాజీ ఎంపీటీసీ ఆజ్మీరా కష్ణనాయక్, గొరిపర్తి గంగరాజు, కంభాల రాముడు, భూక్యా మోత్యా తదితరులు పాల్గొన్నారు.

సూర్యనారాయణకు పురస్కారం

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్: బాపులపాడు మండలం శేరినారసన్నపాలం గ్రామానికి చెందిన కమ్మిలి సూర్యనారాయణ మూర్తి గత కరోనా సమయం నుండి

పేదవారికి చేస్తున్న వివిధ సేవా కార్యక్రమలను గుర్తించిన కే బి ఆర్ ఫౌండేషన్ సంస్థ.అఖిల భారత ఎన్ జి ఓస్ మరియు కే.బి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా గుంటూరు ఆంధ్ర క్రిస్టియన్ కళాశాలలో కెబిఎంఆర్ ఐదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని కేబీఆర్ ఫౌండేషన్ బాలరాజు, మహేశ్వరి,ట్రస్ట్ చైర్మన్ దుర్గా కిషోర్ చేతుల మీదగా కమ్మిలి సూర్యనారాయణ మూర్తికీ పురస్కారాన్ని అందచేశారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

ప్రజాశక్తి-గన్నవరం: గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని బుద్ధవరం సర్పంచ్ బడుగు బాలమ్మ అన్నారు. సోమవారం బుద్ధవరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో పారిశుధ్యంపై అవగాహన కార్యక్రమం జరిగింది. కళాకారుడు ఎం.శేఖర్‌బాబు బృందం జగనన్న స్వచ్ఛ సంకల్పం, పరిసరాల పరిశుభ్రత, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై అవగాహన కల్పించారు. బాలమ్మ మాట్లాడుతూ ఆగస్టు 15 నుండి గ్రామపంచాయతీలో ప్రారంభించిన నగదు రహిత యూపీఐ డిజిటల్ ఆధారిత చెల్లింపులపై అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ నియంత్రణకు ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సత్యబాబు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద యనమలకుదురు వాసుల ఆందోళన

పెనమలూరు: తాడిగడప మున్సిపల్ పరిధిలోని ఆర్ఎస్ నెం.14లోని కొండపోరంబోకు స్థలంలో గత 40 సంవత్సరాల నుంచి ఉంటున్న తమ నివేశనా స్థలాలకు పట్టాలిచ్చి, రెగ్యులరైజేషన్ చేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో యనమలకుదురు వాసులు సోమవారం కృష్ణాజిల్లా కలెక్టరేట్ వద్ద ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యనమలకుదురు గ్రామంలోని కొండపై ఉన్న శ్రీరామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం డెవలప్మెంట్ పేరుతో కొంతమంది అగ్రకులస్తుల పెత్తందార్లు అధికారులపై ఒత్తిళ్ళు తెస్తూ కొండపై చెట్లను నరికివేస్తూ, కొండను ప్రొక్లెయినర్‌తో తవ్వుతున్నారని తెలిపారు. స్థానికంగా ఉన్న తమను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. తమ ఇళ్లపై కొండరాళ్లు పడే ప్రమాదం ఉందన్నారు. మట్టి నమూనాలపై తప్పుడు నివేదికలు ఇచ్చి తమను ఇక్కడ నుంచి పంపించేందుకు కొంతమంది చీకటి ఒప్పందాలు కుదుర్చుకున్నారని విమర్శించారు. తాము నివాసం ఉంటున్న ఇళ్లకు వెంటనే పట్టాలు ఇప్పించాలని కోరారు. అనంతరం సిపిఎం నాయకులు ఎస్‌కె.ఖాశీం ఆధ్వర్యంలో స్పందన కార్యక్రమంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

కలెక్టరేట్ వద్ద ఆందోళన చేస్తున్న యనమలకుదురు వాసులు

స్పందన అర్జీలపై ప్రత్యేక దృష్టి : కలెక్టర్

అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్ రాజాబాబు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): స్పందన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్ఓ ఎం.వెంకటేశ్వర్లు, ఆర్డిఓ ఐ.కిషోర్లతో కలిసి నిర్వహించిన స్పందన కార్యక్రమంలో కలెక్టర్ పలు ప్రాంతాల ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన అర్జీలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి సానుకూలంగా పరిష్కరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రతి గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి భూసేకరణ, జగనన్న పాల వెల్లువ, గృహ నిర్మాణం, ఉపాధి హామీ, ప్రాధాన్యత భవనాల నిర్మాణం, జగనన్నకు చెబుదాం తదితర అంశాలపై క్రమంతప్పకుండా సమీక్షిస్తున్నారని అందుకు సంబంధించిన పనులు వేగవంతం చేసి ప్రగతి నివేదికలు ప్రతి బుధవారం అందజేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కేటాయించిన లక్ష్యాలను సాధించే దిశగా పనులు శరవేగంగా జరగాలన్నారు. జిల్లాలో వివిధ శాఖల్లో పని చేస్తూ చనిపోయిన ఉద్యోగస్తులకు సంబంధించి కారుణ్య నియామకాలను చేపట్టి వారి కుటుంబాలను ఆదుకోవాల్సిన అవసరంఉందన్నారు. ఇందుకోసం అధికారులందరూ వారి శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలను వెంటనే తెలపాలని సూచించారు. గ్రామపంచాయతీ కార్యదర్శి చేపల పాటల సొసైటీ ఇచ్చిన సొమ్ము తో పాటు ఇంటి, నీటి పన్నులు బ్యాంకు ఖాతాలో జమ చేయలేదని, సరైన లెక్కలు చూపడం లేదని అనేక అవకతవకలు, అవినీతికి పాల్పడ్డారని, దీనిపై సమగ్ర విచారణ చేసి గ్రామ పంచాయతీ సొమ్ము తిరిగి జమ చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని గుడ్లవల్లేరు మండలం చిత్రం గ్రామపంచాయతీ సర్పంచ్ గల్లా అక్కయ్య ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్: మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మానవతా అధ్యక్షులు కూరెళ్ల సుబ్బాచారి అధ్యక్షతన మానవతా కార్యాలయంలో విజయవాడలో సెకండ్ బిఎస్సి చదువుతున్న కె.ఎల్.వి.పార్వతికి ఫీజు నిమిత్తం రూ.38 వేలు, హైదరాబాద్‌కు చెందిన తిలక్‌కు రూ.20 వేలు, ఘంటా సత్యనారాయణకు రూ.10 వేలు, ఘంటా నాగ గోపాలరావు రూ.5 వేలు, పాతూరి నాగ సుధారాణి రూ.3 వేలు ఆర్థిక సాయం

అందజేశారు. ఈ కార్యక్రమంలో మానవతా చైర్మన్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత మారుబోయిన కోటేశ్వరరావు, సెక్రెటరీ లయన్ కళ్ళేపల్లి నారాయణరావు, కోశాధికారి పాబొలు గణేష్‌బాబు, వేగిరెడ్డి సూర్యనారాయణ, వడ్డి రాజేశ్వరరావు, ఘంటా ఇందిరా దేవి, నారగాని కొండలరావు, కొట్నాని రామచంద్రరావు, చెక్కా సుబ్బారావు, జెవివి సత్యనారాయణ, దయాల ప్రభాకరరావు, అక్కినేని రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

రచయిత పీటర్‌కు సత్కారం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: ఉత్తమ రచనలు అందించినందుకు గుడ్లవల్లేరు మండల పరిషత్ కార్యాలయంలో టైపిస్ట్‌గా పనిచేస్తున్న పీటర్‌కు సత్కారం లభించింది. ఏలూరులో ఈ నెల 27వ తేదీన అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ ఆద్వర్యంలో నిర్వహించిన జాతీయ శతాధిక కవి సమ్మేళనం, తెలుగు భాషా

పండుగ దినోత్సవం అనే అంశంపై జరిగిన కార్యక్రమంలో పీటర్ గిడుగు వెంకట రామమూర్తి పంతులుపై, తెలుగు వెలుగు గొప్పతనంపై చదివిన కవితలకు తెలుగు అకాడమి చైర్‌పర్సన్ పిల్లంగోళ్ల లక్ష్మి, శ్రీశ్రీ కళా వేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్ సర్టిఫికెట్, మెమెంటో, శాలువాతో పీటర్‌ను సత్కరించారు. ఈ సందర్భంగా పీటర్‌కు ఎంపీడీవో దారపు శ్రీనివాస్, తాసిల్దార్ అబ్దుల్ రహమాన్ వస్తానా, ఇఓపిఆర్డి దిలీప్‌కుమార్ అభినందనలు తెలిపారు.

మంచినీటి పంపులను బాగు చేయాలని వినతి

ప్రజాశక్తి-కోడూరు: కోడూరు గ్రామపంచాయతీ పరిధిలోని ముందడుగు గ్రామంలో తొమ్మిది నెలల నుండి పని చేయకుండా ఉన్న మంచినీటి పంపులను బాగు చేయాలని కోరుతూ సోమవారం స్పందన కార్యక్రమంలో ముందడుగు గ్రామస్తులు, స్థానిక రైతు సంఘం నాయకులు ఆవుల బసవయ్య ఎంపీడీవో ఆకుల

పాండురంగారావు, తాసిల్దార్ లతీఫ్ పాషాకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ముందడుగు గ్రామంలో కొక్కిలిగడ్డ శ్రీనివాసరావు ఇంటి వద్ద కోడూరు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గతంలో మంచినీటి పంపును ఏర్పాటు చేశారని, తొమ్మిది నెలల నుండి అది పనిచేయక మంచినీటి కోసం ఇబ్బంది పడాల్సి వస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొక్కిలిగడ్డ శ్రీనివాసరావు, జొన్న వెంకటేశ్వరరావు, పెద్ది లీలాకృష్ణ పాల్గొన్నారు.

వేమండలో ఆర్‌బికె ప్రారంభం

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం): ఉంగుటూరు మండలం ముక్కపాడు గ్రామ సచివాలయ పరిధిలోని వేమండ గ్రామంలో రూ.21.8 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాన్ని సోమవారం ఎమ్మెల్యే వంశీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు బహుళ ప్రయోజనాలు అందుతున్నాయన్నారు. సబ్సిడీ విత్తనాలు, ధాన్యం సేకరణ, వ్యవసాయ, అనుబంధ శాఖలకు సంబంధించిన ఉత్పత్తులు అందించడంతో పాటు రైతులకు అవసరమైన విజ్ఞానాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వేమండ గ్రామ సర్పంచ్ హెచ్.నిర్మల, ముక్కపాడు గ్రామ సర్పంచ్ ఎన్.అంజనాదేవి, లంకపల్లి గ్రామ సర్పంచ్ కె.సుజాత, మండల పరిషత్ అధ్యక్షులు వి.సరోజినీ, ఎంపిటిసి నాగిరెడ్డి, ఎంపిడిఓ శేషగిరిరావు పాల్గొన్నారు.

అన్నదానానికి కూరగాయలు పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం ప్రతిరోజు తిరుమలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు స్వామివారి నిత్యాన్నదానం అందించేందుకు టీటీడీ పాలకమండలి చేస్తున్న కషికి తన వంతు సహాయంగా కూరగాయలు అందజేస్తున్న నగరానికి చెందిన దాత మరడ నాగేంద్ర (నాగు) సేవలు నిరంతరాయంగా కొనసాగాలని టీటీడీ ఈవో ధర్మారెడ్డి అన్నారు. సోమవారం ఆయన టీటీడీ బోర్డు సమావేశ మందిరంలో కూరగాయల దాత నాగేంద్రను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మండవ కుటుంబరావు ఇటువంటి సేవలను అందించారని గుర్తు చేశారు.

ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి

స్థానిక మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెలంపల్లి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ప్రజా సమస్యల పరిష్కా రానికి కృషిచేస్తున్నా మని పశ్చిమ ఎంఎల్‌ఎ వెలంపల్లి శ్రీనివాస రావు చెప్పారు. స్థానిక 50వ డివిజన్ లోగల పలు ప్రజా సమస్యలు పరిష్కా రానికై సోమవారం వెలంపల్లి అధికారులు, నాయకులతో కలసి విస్తతంగా పర్యటించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ ఈ రోజు 50వ డివిజన్ క్రింద ప్రాంతం అంతా అన్ని విభాగాల అధికారులతో కలిసి విస్తతంగా పర్యటించడం జరిగిందన్నారు. గడప గడపకు వెళ్ళినప్పుడు వచ్చిన సమస్యల పరిష్కార పురోగతి కోసం డివిజన్‌లో పర్యటిస్తున్నామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డివిజన్ వైకాపా ఇంచర్జ్ బంక విజయ, సైకం సాయిబాబు, పితా మోహన్, పితా బుజ్జి, రవూఫ్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విజయం కోసం కృషి చేయాలి

జనసేన కిట్లు అందిస్తున్న డివిజన్ కార్పొరేటర్ తిరుపతి అనూష

ప్రజాశక్తి - భవానీపురం : జనసేన సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరూ 2024లో జనసేన పార్టీ గెలుపు కోసం కషి చేయాలని జనసేన 42వ డివిజన్ అధ్యక్షురాలు తిరుపతి అనూష కోరారు. సోమవారం భవానీపురంలోని ప్రియదర్శిని కాలనీలో జనసేన క్రియాశీలక సభ్యత్వం కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అనూష మాట్లాడుతు నీతి నిజాయితీ కలిగిన పవన్ కళ్యాణ్‌ని ముఖ్యమంత్రి చేయడానికి ప్రతి ఒక్క జన సైనికుడు కీలకంగా పనిచేయాలని, అదేవిధంగా పశ్చిమ నియోజకవర్గం పోతిన వెంకట మహేష్ గెలుపు కోసం కూడా కషి చేయాలని కోరారు. సెప్టెంబర్ 2న పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా వన్డే శాలరీ పార్టీకి విరాళం ఇవ్వాలని ప్రతి ఒక్కరికీ విజ్ఞప్తి చేశారు.

ట్రాఫిక్ మళ్లింపు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పైపులైన్ల పనుల నేపథ్యంలో మంగళవారం ట్రాఫిక్‌ను మళ్ళిస్తున్నట్లు విజయవాడ నగర ట్రాఫిక్ పోలీసులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. రైల్వే స్టేషన్ దగ్గర ప్రకాశం విగ్రహం సెంటర్‌కు, గద్ద బొమ్మ సెంటర్‌కు మధ్య రైల్వే అండర్ బ్రిడ్జి దగ్గర మునిసిపల్ వాటర్ వర్క్స్ పనులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రకాశం విగ్రహం సెంటర్ మీదుగా , గద్ద బొమ్మ సెంటర్‌కు, వన్‌టౌన్ వైపుకు వెళ్ళు వాహనదారులు పోలీసు కంట్రోల్ రూమ్, ఫ్లై ఓవర్, వినాయక గుడి సెంటర్ మీదుగా వన్‌టౌన్‌లోకి వెళ్ళాల్సి ఉంటుందన్నారు..

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - భవానీపురం : భవానిపురం పరిధిలోని 11 కెవి హౌసింగ్ బోర్డు కాలనీ ఫీడర్ లైన్ల మరమత్తులలో భాగంగా ఈనెల 29వ తేదీ మంగళవారం ఉదయం 8.00 గంటల నుండి 10.00 గంటల వరకు (2 గంటల) పాటు భవానీపురం ఎంఐజి-2 బ్లాకులు, పోలీస్‌స్టేషన్ రోడ్డు, విఎంసి కళ్యాణ మండపం రోడ్డు, హెచ్ఐజి బ్లాకులు, రిలయన్స్ ఫ్రెష్, హెచ్‌ఆర్‌టి సాయి నిర్మాణ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ విజయవాడ టౌన్ బి.వి.సుధాకర్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.

అమరవీరుల స్ఫూర్తితో మరో విద్యుత్ ఉద్యమం

సిపిఎం సభల్లో నేతలు

పెనుగంచిప్రోలులో...

తిరువూరులో...

మైలవరంలో...

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్ లోని బషీరాబాద్ విద్యుత్ మహా ఉద్యమంలో అశువులు బాసిన అమర వీరులకు మండల సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం సంస్మరణ సభ నిర్వహించారు. ముందుగా విద్యుత్ అమర వీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి గురవయ్య మాట్లాడుతూ నేడు విద్యుత్ ఉద్యమ అమర వీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని సంతాప సభ నిర్వహించినట్లు తెలిపారు. ఆనాడు విద్యుత్ రంగంలో తీసుకువచ్చిన సంస్కరణలను వ్యతిరేకిస్తూ సాగిన ఉద్యమంలో ఎంతో మంది ప్రాణాలు అర్పించారని, అన్నారు. స్థానిక తుఫాన్ కాలనీలో జరిగిన ఈకార్యక్రమంలో మండల సీఐటీయూ కార్యదర్శి దారా నాగేశ్వరరావు, వెంకట నరసయ్య, నాగేంద్రమ, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

తిరువూరు : తిరువూరు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో విద్యుత్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నాయకులు, కార్యకర్తలు సోమ వారం నిర్వహించారు. అమర వీరుల చిత్ర పటాలకు పూలమాలేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసం దర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి మేకల నాగేంద్రప్ర సాద్, వ్యవసాయ కార్మిక సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్య దర్శి కోట కళ్యాణ్ మాట్లాడారు. ఈ కార్యక్రమం లో నాయకులు విస్సంపల్లి నాగరాజు, సాంబారు వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మైలవరం : పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పివి ఆంజనేయులు డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం విద్యుత్ పోరాట అమరవీరుల సంస్మరణ కార్యక్రమాన్ని స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ముందుగా టిడిపి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలు ప్రపంచ బ్యాంకు సంస్కరణకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో అమరులైన కామ్రేడ్ రామకష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామిల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఆర్.రమేష్ బాబు, మండల కమిటీ సభ్యులు సిహెచ్.సుధాకర్, వి.వెంకటరెడ్డి, ఎస్.ఇసాక్, పి.నాగేశ్వరరావు, టి.శేషయ్య, లంక వెంకటేశ్వరరావు, ఎస్.పౌలు, సురేష్, సిహెచ్.సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎ వసంతను నిలదీసిన స్థానికులు

ఎంఎల్‌ఎను ప్రశ్నిస్తున్న మహిళ

ప్రజాశక్తి - మైలవరం : మైలవరంలో సోమవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎంఎల్ఎ వసంత కష్ణ ప్రసాద్‌కు చేదు అనుభవం ఎదురైంది. మూడు నెలల అనంతరం మైలవరంలోని సచివాలయం 3 పరిధిలో అయ్యప్ప నగర్, చంద్రబాబు నగర్లో మహిళలు పలు సమస్యలపై ఎంఎల్ఎను నిలదీశారు. డ్రైనేజీ లేక ఇబ్బందులు పడుతున్నామని మురుగునీరు వెళ్లే మార్గం లేక దోమలు పెరుగుతున్నాయని దీంతో కంటి మీద కునుకు లేకుండా గడుపుతున్నామని అయ్యప్ప నగర్‌లో మహిళలు ఎంఎల్ఎ దష్టికి తెచ్చారు. సిమెంట్ రోడ్లు వేశామని ఎంఎల్ఎ మ్మెల్యే సమాధానం చెప్పక డ్రైనేజీలు లేకుండా సిమెంట్ రోడ్లు వేస్తే ఏం ఉపయోగం అని మహిళలు వాపోయారు. గత ఎన్నికల్లో వైసీపీకి ఓట్లు వేశామని ఒక ఇంట్లో మూడు నాలుగు ఇళ్ల పట్టాలు ఇచ్చారని మాకెందుకు ఇవ్వలేదని చంద్రబాబు నగర్‌లో ముస్లిం మహిళ వైసిపి నాయకులను ప్రశ్నించింది. ముఖాలు చూసి వైసీపీ నాయకులు ఇంటి పట్టాలు ఇస్తున్నారని మరో మహిళా ఆగ్రహం వ్యక్తం చేసింది. చంద్రబాబు నగర్‌లో సిమెంట్ రహదారులు వేయాలని పలువురు మహిళలు ఎంఎల్‌ఎను కోరారు. పలువురు మహిళలు ఎమ్మెల్యే దష్టికి పలు సమస్యలను తీసుకెళ్లడంతో ఆయన అసహనం వ్యక్తం చేశారు.

కరపత్రాలు పంచుతున్న సిపిఎం నాయకులు

ప్రజలపై మోపుతున్న భారాలను అరికట్టాలి

ప్రజాశక్తి - చందర్లపాడు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ అధిక ధరలు, విద్యుత్ చార్జీలు, నిరుద్యోగానికి వ్యతిరేకంగా సిపిఎం రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన సమరభేరి కార్యక్రమంలో భాగంగా సోమవారం చందర్లపాడు మండల కేంద్రంలో సిపిఎం శాఖ ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం శాఖ కార్యదర్శి షేక్ హస్సాన్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రోజురోజుకు నిత్యావసర వస్తువుల ధరలు పెంచుతున్నాయన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చినప్పుడు రూ.450 రూపాయలు ఉన్న గ్యాస్ సిలిండర్ ధర నేడు రూ.1,200లకు పెరిగిందని, పెట్రోల్, డీజిల్ ఛార్జీలు అంతులేకుండా పెరుగుతున్నా యన్నారు. ట్రూ అప్ ఛార్జీలు, సర్‌ఛార్జీలు, ఫిక్స్డ్ ఛార్జీలు ఎలక్ట్రిసిటీ డ్యూటీ పేర్లతో రెట్టింపు భారాన్ని ప్రజలపై వేస్తున్నారు. తక్షణం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధరలను అరికట్టాలని కరెంట్ ఛార్జీల పెరుగుదలను నిలువరించాలని ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ సభ్యులు ఉద్దండు సాహెబ్, అరిగెల చిన్న శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నిలదీస్తే అరెస్టులా ?: శ్రీరామ్ రాజగోపాల్

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా ఇసుక దందా, దోపిడీ, మాఫియా నియంత్రించాలని మండలం లోని అనుమంచి పల్లి గ్రామం వద్ద ఉన్న ఇసుక స్టాక్ పాయింట్ వద్దకు వెళుతున్న నియోజకవర్గ ఇన్చార్జి శ్రీరామ్ రాజగోపాల్‌ని వారి ఇంటి వద్ద సోమవారం హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రతిపక్ష పార్టీలు నిలదీస్తే అరెస్టులు చేయటం ఈ ప్రభుత్వానికి బాగా అలవాటైపోయిందన్నారు.

మాజీ సర్పంచ్ మృతికి సంతాపం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, చిల్లకల్లు గ్రామ మాజీ సర్పంచ్, జగ్గయ్యపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్తినేని విజయ శేఖర్ సోమవారం తెల్లవారుజామున అనారోగ్యంతో ఆకస్మిక మృతి చెందారు. విజయ శేఖర్ మృతి పట్ల ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను, ఆయన సతీమణి సామినేని విమల భాను పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం చిల్లకల్లులో జరిగిన అంతిమయాత్రలో పాల్గొన్నారు. చిల్లకల్లు గ్రామ సర్పంచ్‌గా, జిల్లా నాయకుడిగా, గ్రామ పార్టీ అధ్యక్షులుగా, మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా ఆయన చేసిన సేవలు మరువలేనిది అన్నారు.

ప్రచార రథం ప్రారంభం

ప్రజాశక్తి - తిరువూరు : బహుజనులకు రాజ్యాధికారం లక్ష్యంగా బిఎస్ పి పని చేస్తుందని ఆపార్టీ రాష్ట్ర ప్రతినిధి లక్కెపోగు వందన్ కుమార్ అన్నారు. స్థానిక బోస్ బొమ్మ సెంటర్ లో ఎన్ని కల ప్రచార రథంను సోమవారం ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారభించారు. అంబేద్కర్ విగ్రహానికి పూల మాల లు వేసి నివాళులు అర్పిం చారు. అంబేద్కర్, పూలే, కాన్షిరాం ఆశయాల సాధనకు బహుజనులు ఏకం కావాలని ఆయన పిలుపు నిచ్చారు. దీనికి ముందు బైపాస్ నుండి బోసుబొ మ్మ సెంటర్ వరకు పార్టీ నాయ కులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహిం చారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి బి. వందన కుమారి, గంగవర పు దేవా, మల్లాది అశోక్, ప్రత్తిపాటి మల్లయ్య, సిహెచ్. వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి- నందిగామ : సిఎం జగన్ తోనే రాష్ట్ర అభివద్ధి సాధ్యంమని శాసనమండలి సభ్యులు మొండితోక అరుణ్ కుమార్ పేర్కొన్నారు. నందిగామ పట్టణంలోని 6 వ వార్డులో రూ.12.50 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్ నిర్మాణ పనులకు శాసనమండలి సభ్యులు మొండితోక అరుణ్ కుమార్ సోమవారం రాత్రి శంకుస్థాపన చేశారు. నందిగామ పట్టణంలోని 6 వ వార్డు యాదవ బావి వద్ద "గడపగడపకు -మన ప్రభుత్వం" నిధులు రూ.12.50 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్ నిర్మాణ పనులకు శాసనమండలి సభ్యులు మొండితోక అరుణ్ కుమార్ శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం ఎల్ సి మ్మొండితోక అరుణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివద్ధి పథంలో నడిపే సత్తా కేవలం ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికి మాత్రమే ఉందన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ జయరామ్, వార్డు కౌన్సిల్ సభ్యులు యాకూబ్ కట్టప్ప, కో ఆప్షన్ సభ్యులు దాసు, పాల్గొన్నారు .

ఆలయానికి శంకస్థాపన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గంలోని 51వ డివిజనన్‌లోని వాగులోని వడ్డెరపేట నందు కనకదుర్గ వడ్డెర సంఘం వారు అమ్మవారి గుడి నిర్మాణం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సోమవారం స్థానిక కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్ పాల్గొని శంకుస్థాపన మరియు పూజా కార్యక్రమం నిర్వహించి గుడి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సంఘం వారి పతినిధులు మాట్లాడుతూ ఈ గుడి నిర్మాణానికి సహకరిస్తున్న స్థానిక ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావుకి, మేయర్ రాయన భాగ్యలక్ష్మికి, కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్‌కి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక వడ్డెర కమ్యూనిటీ ప్రతినిధులు, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

30న ఉరుసు మహోత్సవం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి బి కాలనీలో ఉన్న హజ్రత్ షేక్ దావూద్ ఔలియా దర్గా 129వ ఉరుసు మహోత్సవం ఈనెల 30న నిర్వహిస్తున్నట్లు దర్గా ముజావర్లు తెలిపారు. 129 సంవత్సరాల నుండి వంశ పారంపర్యంగా ప్రతి సంవత్సరం ఉరుసు మహోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు.

గిడుగు రామ్మూర్తి సేవలు ఎనలేనివి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : మాతృ భాషా వికాసానికి గిడుగు రామ్మూర్తి సేవలు అద్వితీ యమని ప్రముఖ సాహితీవేత్త, డాక్టర్ కప్పగంతు రామకృష్ణ చెప్పారు. కొత్తపేట ఎస్‌కెపివివి హిందూ హైస్కూల్‌లో శ్రీనాధాంధ్ర భాషా సమితి ఆధ్వర్యంలో వారం రోజులుగా తెలుగు భాష దినోత్సవ వారోత్సవాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు కంచర్ల శ్రీనివాసరావు సభా అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కప్పగంతు రామకృష్ణ మాట్లాడుతూ తెలుగు భాష అద్భుతమైనదన్నారు. తెలుగు భాషా వికాసానికి అనేకమంది ప్రముఖులు అపూర్వమైన సేవలందించారని వివరించారు.

సమస్యల సుడిలో వి.ఎన్.పురం

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం మండలం వెంకటనరసింహాపురంలో ప్రజలను సమస్యలు వెంటాడుతున్నాయి. 21 ఏళ్ల క్రితం ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చింది. లబ్దిదారుల్లో కొందరు కుటుంబ పరిస్థితుల రీత్యా స్థలాలు వేరొకరికి అమ్ముకున్నారు. అందరూ కష్టపడి సొంతిళ్లు కట్టుకున్నారు. గన్నవరం పట్టణానికి కూతవేటు దూరంలో ఉండటంతో సొంతింటితో నిలువ నీడ దొరికిందని వారంతా సంబరపడ్డారు. పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించకపోయినా అద్దెల దరువు నుంచి తప్పించుకునేందుకు పేదలు చాలా మంది వాటిల్లో ఉంటున్నారు. స్థలాలు ఇచ్చాం.. మీ తిప్పలు మీరు పడమని ప్రభుత్వం వదిలేసింది. దీంతో నివాసితులకు కష్టాలు మొదలయ్యాయి. చినుకు పడితే రోడ్లన్నీ నీటితో మునిగిపోతున్నాయి. మురుగు నీరంతా ఖాళీ స్థలాల్లోకి చేరి దోమలకు కేంద్రాలుగా మారాయి. మట్టి రోడ్లు బురదగా మారి జనాలకు ఇబ్బందులు పంచుతున్నాయి. మంచినీరు తాగడానికి లేక టిన్నులతో కొనుగోలు చేస్తున్నారు. ఇటీవల పంచాయతీ సర్పంచ్, అధికారులు కలిసి కొన్ని గ్రావెల్ రోడ్లు వేశారు. మిగిలిన అంతర్గత రోడ్ల పరిస్థితి దయనీయంగా మారింది. పల్లపు ప్రాంతాల్లో ఉంటున్న వారు దుర్భర పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఎక్కడా డ్రెయినేజీ లేదు. ఇళ్లలో వాడిన మురుగంతా రోడ్లపైకే వస్తుంది. దీంతో వందులు స్వైర విహారం చేసి నాశనం చేస్తున్నాయి. రాత్రైతే దోమలు ఇళ్లలోకి వస్తున్నాయి. విషజర్వాలు పంచుతున్నాయి. పంచాయతీలోనిధులు లేకపోవడంతో అధికారులు చేతులెత్తేశారు. నీటి సరఫరా చేసి సరిపెడుతున్నారు. గుర్తొచ్చినపుడు వీధి లైట్లు వేస్తున్నారనే వాదనుంది. మూడు వేల కుంటుంబాలు రోజూ అవస్థలు పడుతున్నా ప్రభుత్వానికి పట్టడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మురుగు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

రోజూ నానా కష్టాలు పడుతున్నాం: శివాజీ

ఇళ్ల మధ్యలో మురుగు ఉండటంతో దోమలు వద్ధి చెంది నిద్ర లేకుండా చేస్తున్నాయి. జ్వరాలు ప్రబలడంతో ఇంటికో వ్యక్తి ఇబ్బంది పడుతున్నాడు. మట్టి రోడ్లు చితడిగా మారి జనాలను కష్టాలకు గురి చేస్తున్నాయి.

మా బాధలు పట్టడంలేదు : అప్పారావు

మౌళిక సదుపాయాలు లేకపోవడంతో జనాలు పడుతున్న బాధలు ఎవ్వరికీ పట్టం లేదు. వర్షం పడిందంటే కష్టాలు మొదలవుతాయి. రాత్రిళ్లు పాముల సంచారం అధికంగా ఉంటుంది. పారిశుద్ధ్య పనులు చేయించే అధికారి లేరు. ఆర్వో ప్లాంటు పెట్టేందుకు ముందుకు రావడం లేదు. మంచినీటి కోసం కిలో మీటర్లు పోవాల్సి వస్తుంది. గన్నవరం నుంచి మంచినీరు తీసుకువచ్చి అధిక రేట్లకు విక్రయిస్తున్నారు.

నీట మునిగిన రోడ్డు

ఉద్యోగ నియామక పత్రాలు అందజేత

ప్రజాశక్తి-గన్నవరం

భారత ప్రభుత్వ సంస్థ సిపేట్ లో ఆంధ్రప్రదేశ్ ఎస్.సి. కార్పొరేషన్ వారి సౌజన్యంతో పీఎం - అజయ్ నిధుల ద్వారా 30 మంది రాగ్-పికెర్స్ యువత మూడు నెలల స్కిల్ డెవలప్మెంట్ శిక్షణను పూర్తిచేసుకుని చెన్నై లో మదర్సన్ ఆటోమోటివ్ కంపెనీ మరియు కోలార్ (కర్నాటక) లోగల ల్యూమేక్స్ ఆటోమొబైల్ కంపెనీలలో నెలకు రూ.15 వేల వేతనంతో ఉద్యోగాలను పొందారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఎస్.సి. కార్పొరేషన్ డైరెక్టర్లు ఎన్. రవికుమార్, శ్రీ బీవీఆర్ మోహన్ రావు ముఖ్య అతిథులుగా విచ్చేసి వారికి సర్టిఫికెట్స్ మరియు ఉద్యోగ నియామక పత్రాలను సోమవారం స్వయంగా అందజేశారు. సిపెట్ డైరెక్టర్ డా. శేఖర్, స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్స్ మరియు డిప్లొమా కోర్సుల ద్వారా విద్యార్థులకు ప్లాస్టిక్స్ కంపెనీలలో కల్పిస్తున్న ఉద్యోగ, వ్యవస్థాపక అవకాశాలను గురించి వివరించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారి పాలనలో ఎస్సి సామజిక వర్గంలో అట్టడుగు వారికి కూడా సంక్షేమ పథకాలు చేరువయ్యాయని, సిపెట్ ద్వారా తాము మరిన్ని శిక్షణా కార్యక్రమాలను అందిస్తామని ఎస్.సి. కార్పొరేషన్ డైరెక్టర్లు సంయుక్తంగా ప్రకటించారు. విద్యార్థులు మరియు సిపెట్ ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ ఎస్.సి. కార్పొరేషన్ కు తమ కతజ్ఞతలు తెలిపారు.

ఘంటసాల ఎస్ఐ తీరుపై ఆగ్రహం

ఇసుక డంపింగ్ అనుమతులు చూపాలని మండలి, కొనకళ్ల డిమాండ్

ప్రజాశక్తి-ఘంటసాల

టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో మాజీ ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్ నేతత్వంలో ఘంటసాల మండలం శ్రీకాకుళంలో చేపట్టిన ఇసుక సత్యాగ్రహం సందర్భంగా ఘంటసాల ఎస్ఐ కుడిపూడి శ్రీనివాసు వ్యవహారశైలిపై మాజీ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్, జిల్లా టీడీపీ అధ్యక్షుడు కొనకళ్ల నారాయణరావులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీకాకుళం సెంటర్ నుంచీ ఇసుక డంపింగ్ ప్రదేశానికి టీడీపీ శ్రేణులతో కలిసి వెళుతున్న నాయకులను పోలీసులు అనుసరించారు. ఇసుక డంపింగ్ ప్రదేశంలోకి టీడీపీ జెండాలతో నాయకులు, కార్యకర్తలు వెళ్లేప్పుడు ఎటువంటి అభ్యంతరాలు వ్యక్తం చేయని ఎస్ఐ ఇసుక డంపింగ్ ప్రదేశంలో టీడీపీ జెండాలు ప్రదర్శించి నిరసన వ్యక్తం చేస్తూ నాయకులు మాట్లాడటం ప్రారంభించిన కొద్ది సేపటి తర్వాత వచ్చి అడ్డు తగిలారు. ఎవరి నుంచీ ఏ ఆదేశాలు వచ్చాయో తెలియదు కానీ సత్యాగ్రహ కార్యక్రమానికి అడ్డు తగలడంతో మండలి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జేపీ కంపెనీ సిబ్బందితో మాట్లాడి అనుమానాలు నివత్తి చేసుకోవాలని చెప్పటంతో నేతలు, కార్యకర్తలు పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మే నెలలో అనుమతులు ముగిస్తే ఇప్పటి వరకూ ఇసుక ఎలా తొలతారని మండలి ప్రశ్నించారు. జేపీ కంపెనీకి వకాల్తా పుచ్చుకుని ఇసుక అక్రమ రవాణాకు పోలీసులు సహకరించటాన్ని విమర్శించారు. అక్కడి నుంచీ వెళ్లిపోయిన ఎస్ఐ కొద్ది సేపటి తర్వాత జేపీ సిబ్బందిని తీసుకువచ్చారు. బిల్లుపై ఇసుక ధర ఎంతో కూడా నమోదు చేయడం లేదని మండలి ప్రశ్నించారు. మైనింగ్ వారు చెప్పలేదని సిబ్బంది చెప్పటంతో మైనింగ్ వారు దోపిడీ చేయమన్నారా అని ప్రశ్నించారు. ప్రశాంతంగా చేసుకునే కార్యక్రమాన్ని ఆపమనటం ఎస్ఐ విజ్ఞతకే వదిలేస్తున్నట్లు బుద్ధప్రసాద్ అన్నారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు కొమ్ముకాయటం సరికాదని విమర్శించారు. ప్రశాంతంగా నిరసన చేసే వారిని రెచ్చగొట్టడం సరికాదనీ..అన్ని అనుమతులూ ఉన్నాయని చెబుతున్నప్పుడు వాటిని చూపాలన్నారు. ఎస్ఐ బాధ్యత తీసుకుని అనుమతులు చూపాలనీ..లేకుంటే రేపు ఉదయం ఘంటసాల పోలీసు స్టేషన్ ఎదుట నిరాహారదీక్ష చేపడతామని ప్రకటించారు. మే లోనే జేపీ కంపెనీకి అగ్రిమెంట్ పూర్తయిందనీ..దోపిడీని అరికట్టాల్సిన అధికార యంత్రాంగం మమ్మల్ని అడ్డుకోవడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఇన్చార్జ్ లు బోడె ప్రసాద్, కాగిత కష్ణప్రసాద్, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు మండలి వెంకట్రామ్, ఘంటసాల మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల చౌదరిబాబు, పరుచూరి సుభాష్ చంద్రబోస్ టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న టిడిపి నాయకులు

వేటూరి స్మారక భవన నిర్మాణానికి ఆమోదం

ప్రజాశక్తి-మోపిదేవి: సినీ గేయ రచయిత వేటూరి జన్మస్థలమైన మోపిదేవి మండల పరిధిలోని పెదకళ్లేపల్లి గ్రామంలో నిర్మించ తలపెట్టిన వేటూరి సుందరరామ్మూర్తి స్మారక భవనం నిర్మాణానికి జిల్లా కలెక్టర్ రాజాబాబు ఆమోదం తెలిపినట్లు వైసిపి పంచాయతీ రాజ్ విభాగం జిల్లా కార్యదర్శి తోట కష్ణాంజనేయులు, గ్రామ కన్వీనర్ గండు దుర్గారావు తెలిపారు. గ్రామంలోని శ్రీ అద్దంకి నాంచారమ్మ అమ్మవారి ఆలయం సమీపంలో 40 సెంట్ల స్థలంలో రూ.1.70 కోట్లతో కమ్యూనిటీ భవనాన్ని నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. మొదటి విడతగా గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణం నిమిత్తం కోటి రూపాయలు మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్ పరిపాలన ఆమోదం తెలిపినట్లు చెప్పారు. మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి నిధులు రూ.50 లక్షలు, రాజ్యసభ సభ్యులు పరిమళ్ నత్వాల్ నిధులు రూ.50 లక్షలతో కమ్యూనిటీ భవనాన్ని నిర్మించనున్నట్లు వెల్లడించారు. సిఎస్ఆర్ నిధులు రూ.70 లక్షలతో రెండవ విడత ఫస్ట్ ఫ్లోర్ నిర్మాణం చేపడతారని పేర్కొన్నారు.

ఇసుక మాఫియాపై టిడిపి ఆందోళన

ప్రజాశక్తి-పమిడిముక్కల: వైసిపి ప్రభుత్వ హయాంలో ఇసుక మాఫియా రాజ్యమేలుతుందని టిడిపి పామర్రు నియోజకవర్గ ఇన్ఛార్జి వర్ల కుమార్‌రాజా విమర్శించారు. ఇసుక మాఫియాను అరికట్టాలని కోరుతూ సోమవారం పమిడిముక్కల మండలంలోని లంకపల్లి ఇసుక క్వారీ వద్ద ఆందోళన చేపట్టారు. ఇసుక మాఫియాను అరికట్టాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు రాజులపాటి శ్రీనివాసరావు, గంటా సురేష్, కత్తిక నాగేశ్వరరావు, నాదెండ్ల సుబ్రహ్మణ్యం, కందిమల్ల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌పిని కలిసిన పాండురంగారావు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: జిల్లా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరోకు నూతనంగా బదిలీపై వచ్చిన అడిషనల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరిండెండెంట్ జి.పాండురంగారావు సోమవారం జిల్లా ఎస్పీ పి జాషువా జిల్లా పోలీస్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఏలూరు నుండి బదిలీపై కష్ణాజిల్లాకు వచ్చిన ఆయనకు అభినందనలు తెలిపారు. అక్రమ ఇసుక రవాణా, నాటు సారా తయారీపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసి నాటుసారా రహిత జిల్లాగా మార్చడంలో కషి చేయాలని ఎస్పీ ఈ సందర్భంగా కోరారు.

నాంచారయ్యకు జీవన సాఫల్య పురస్కారం

ప్రజాశక్తి-ఉయ్యూరు: అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కడవకొల్లుకు చెందిన సీనియర్ స్టేజి ఆర్టిస్ట్, విశ్రాంత ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ యర్రపోతు వెంకట నాంచారయ్య నాయుడుకు ఎస్వి రంగారావు జీవన సాఫల్య పురస్కారం 2023 లభించింది. వివిధ అంశాల్లో విశిష్టసేవలు అందించేవారు, కళాకారులకు అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ మదర్ థెరిస్సా విశిష్ట సేవా పురస్కారాలతో గౌరవిస్తుంది. హైదరాబాద్ రవీంద్రభారతిలో ఆదివారం జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో నాంచారయ్య పురస్కారం అందుకున్నారు.

మహిళలకు ఎన్‌డిఆర్‌ఎఫ్‌లో శిక్షణ

ప్రజాశక్తి-గన్నవరం: మండలంలోని కొండపావులూరు సర్వే నంబర్ ఆరులోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్మెంట్ (ఎన్ఐడిఎం) సౌత్ కాంపస్లో చైల్డ్ సెంట్రిక్ డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ శిక్షణ కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ పిల్లల కేంద్రీకత విపత్తు ప్రమాద తగ్గింపుపై ఐదు రోజులు పాటు శిక్షణ ఉంటుందన్నారు. అత్యవసర సమయాల్లో పిల్లలను ఏ విధంగా కాపాడాలో డాక్టర్ కుమార్ రాక వివరించారు. మహిళలు, చిన్నారులను కాపాడటం తదితర అంశాలపై శిక్షణలో పాల్గొన్న వారికి వివరించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ సీఎస్ రెడ్డి, సుమన్, బాలు, రంజన్, రజియ, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

అమరుల స్ఫూర్తితో విద్యుత్ భారాలపై పోరాటం



గన్నవరంలో...

ప్రజాశక్తి-గన్నవరం: విద్యుత్ భారాలను ప్రజలపై మోపుతున్న ప్రధాని నరేంద్రమోదీ, సీఎం జగన్‌ను గద్దె దించాల్సిన అవసరం ఆసన్నమైందని సీపీయం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్లం వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విద్యుత్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మోడీ గద్దె నెక్కిన నాటి నుంచి అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు అతి తక్కువ ధరలకు దోచిపెడుతున్నారని విమర్శించారు. ఘన చరిత్ర గల విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరించే ఆలోచన దుర్మార్గపు చర్యగా పేర్కొన్నారు. మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో కరెంటు బిల్లు కట్టలేని పరిస్థితి వచ్చిందన్నారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించి అప్పుల పాలు చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. ఉద్యోగులకు జీతాలు చెల్లించేందుకు డబ్బులు లేవని, రాష్ట్రంలో అభివద్ధి కుంటుపడిందని, ఉద్యోగాలు భర్తీ చేయలేదని, ప్రాజెక్టుల నిర్మాణాలు లేక నిరుద్యోగులు ఇతర రాష్ట్రాలకు వలస పోతున్నారన్నారు. అమరుల ఆశయాల సాధనకు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనుమోలు వెంకటేశ్వరరావు, కె రాంబాబు, ఏసుదాసు, జయమ్మ, మీరా ఖాన్, మరియదాసు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. **పెనమలూరు :** విద్యుత్ ఉద్యమంలో మృతిచెందిన అమరవీరులకు తాడిగడప మున్సిపాలిటీ కార్మికనగర్ పోరంకి సిఐటియు కార్యాలయంలో సోమవారం నివాళులర్పించారు. సీనియర్ నాయకులు నారిన వెంకట్రావు అమరవీరుల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సిపిఎం పెనమలూరు మండల కార్యదర్శి ఉప్పాడ టిత్రిమూర్తులు మాట్లాడుతూ విద్యుత్ భారాలపై ప్రజలు తిరగబడ్డాలన్నారు. పెంచిన విద్యుత్ భారాలను రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మస్తాన్‌వలి, పాతాళలక్ష్మి, పుసులూరి సత్యనారాయణ, సిహెచ్ భవానీ, విసం రవణమ్మ, వై.సరళ, ఉప్పాడ ఈశ్వరి, దమ్మాటి లక్ష్మి, విసం సోమశేఖర్, కృష్ణ, దమ్మాటి గోపి, శశిరేఖ పాల్గొన్నారు.

పోరంకిలో నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

తుక్కులూరులో జరిగిన కార్యక్రమంలో జవహర్‌లాల్ తదితరులు

పలుచోట్ల నిధి ఆప్కే నికత్ కార్యక్రమం

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలోని ఉద్యోగుల భవిష్య నిధి జిల్లా కార్యాలయం ఆధ్వర్యంలో భవిష్య నిధి పరిధిలోకి వచ్చే యజమానులు, ఉద్యోగులు, పెన్షనర్లు, ఇతర వాటాదార్లు, లబ్ధిదారులతో సోమవారం నిధి ఆప్కే నికత్ (ప్రావిడెంట్ ఫండ్ మీ ముంగిట) కార్యక్రమం నిర్వహించినట్లు ప్రాంతీయ భవిష్య నిధి కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో భాగంగా భవిష్య నిధి పథకాలు, సేవలపై వాటాదారులకు పూర్తి అవగాహన కల్పినట్లు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా చిట్టినగర్‌లోని విజయ డెయిరీలో, ఉమ్మడి కృష్ణాజిల్లా నూజివీడు మండలం తుక్కులూరులోని కోరమండల్ పెయింట్స్‌లో ఈ కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. తుక్కులూరులో జరిగిన నిధి ఆప్కే ప్రోగ్రామ్‌లో ఇపిఎఫ్ఒ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి పి.జవహర్ లాల్, శేషుకుమార్, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

పారని మురుగు : ఇబ్బంది పడుతున్న ప్రజలు

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలోని బిఆర్‌టిఎస్ రోడ్డు నుండి భగత్ సింగ్ రోడ్ మీదగా టీచర్స్ కాలనీ మీదుగా ఏలూరు కాల్వలో కలిసే అవుట్‌ఫాల్ డ్రైన్లో మురుగునీరు నిల్వ ఉంటోంది. మురుగునీరు సరిగా పారకపోవడంతో ప్రజలు దోమల బెడదతో ఇబ్బంది పడుతు న్నారు. ముత్యాలంపాడు జండా చెట్టు వద్ద మురుగు నీరు అసలు పారడంలేదు. డ్రైన్ నిర్వహణ సరిగా లేకపోవడంతో వర్షం వచ్చిన సమయంలో పొంగుతోంది. దీంతో రోడ్డపైకి నీరు చేరి ప్రజలు ఇక్కట్లకు గురవుతున్నారు.

ముత్యాలంపాడు అజయ్‌పబ్లిక్ స్కూల్ వద్ద పారని మురుగునీరు

వార్డు సచివాలయం కార్యదర్శి సస్పెన్షన్

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని గవర్నర్ పేట సచివాలయం వార్డు ఎడ్యుకేషన్, డేటా ప్రాసెసింగ్ కార్యదర్శిని అధికారులు సస్పెండ్ చేశారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించడం, అధికారులను తప్పుదోవ పట్టించినందుకుగాను ఈ చర్యలు తీసుకున్నారు. విజయవాడ గవర్నర్‌పేట వార్డు సచివాలయంలో వార్డు ఎడ్యుకేషన్, డేటా ప్రాసెసింగ్ కార్యదర్శిగా దాసు స్వాతి పనిచేస్తున్నారు. అయితే ప్రభుత్వానికి చెల్లించాల్సిన నిధులను సకాలంలో జమ చేయకుండా ఉద్దేశ పూర్వకంగా తన దగ్గరే ఉంచుకొని, సాంకేతిక కారణాలు అంటూ సాకులు చెబుతున్నారు. డాష్‌బోర్డులో ఈ కార్యదర్శి కింద రూ.3,04,967 పెండింగ్‌లో ఉన్నట్లు చూపడంతో అధికారులు ఆరా తీసారు. దీనికి స్వాతి అధికారులను తప్పుదోవ పట్టిస్తూ తాను జూలై 25న చలనాల ద్వారా డబ్బు చెల్లించినట్లు తెలిపారు. అయితే ఆ చలనాలు ఈనెల 16, 17 తేదీల్లో ప్రధాన కార్యాలయం అకౌంట్లో జమయ్యాయి. దీనిలో తన తప్పులేదని, బ్యాంకులో చలానా అప్డేట్లో జాప్యం జరిగిందని అధికారులకు వివరణ ఇచ్చారు. దీంతో విచారణ జరిపిన అధికారులు ప్రతి నెలా ఈ అధికారి నిబంధనలకు విరుద్ధంగా సకాలంలో డబ్బులు చెల్లించకుండా రెండు నుంచి మూడు లక్షల రూపాయలు తన వద్ద ఉంచుకున్నట్లు నిర్ధారించారు. ఈ నేపథ్యంలో సదరు కార్యదర్శిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్‌ను రాష్ట్ర గ్రామ వార్డు సచివాలయాల శాఖ డైరెక్టర్ లక్ష్మీషా ఆదేశించారు.

నేటి నుండి కమిషనరేట్ పరిధిలో నిషేధాజ్ఞలు

ప్రజాశక్తి–విజయవాడ : ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రజా జీవనానికి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా ఉండేందుకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా 144 నిషేధాజ్ఞలు విధించినట్లు ఇన్చార్జి పోలీసు కమిషనర్ జివిజి.అశోక్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 29 నుండి అక్టోబర్ 17 వరకు 50 రోజుల పాటు యు/ఎస్ 144 (2) సిఆర్‌పిసి కింద కింద నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని పేర్కొన్నారు. నలుగురు లేదా అంతకుమించి ఎక్కువ మంది జన బహిరంగ ప్రదేశాలలో గుమిగూడరాదని, కర్రలు, రాళ్లు, ఇతర మారణాయుధాలు పట్టుకుని తిరగరాదని పేర్కొన్నారు. ఈనిబంధనలను అతిక్రమించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అంబేద్కర్ విగ్రహం స్మృతివనం నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి - విజయవాడ : స్వరాజ్ మైదానంలో చేపట్టిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ స్మృతి వనం నిర్మాణ పనులను సోమవారం విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సుమారు రూ.400 కోట్లతో చేపట్టిన స్మృతి వనం పనులు పూర్తికావచ్చాయన్నారు. నవంబరు 26న విగ్రహాన్ని ప్రారంభించడానికి పూర్తి ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ప్రపంచ సందర్శకులను సైతం ఆకర్షించేలా చేపట్టిన అంబేద్కర్ విగ్రహ స్మృతి వనం పనులను ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు నిశితంగా పరిశీలిస్తూ పలు సూచనలు చేస్తున్నారన్నారు. డిజిటల్ మ్యూజియం, మినీ థియేటర్ నిర్మాణ పనులు పూర్తిగావచ్చాయని తెలిపారు. లైటింగ్, గ్రానైట్, పాత్ వే, వాటర్ ఫౌంటైన్, వెహికల్ పార్కింగ్, ఎలక్ట్రిసిటీ పనులు ల్యాండ్ స్కేపింగ్, గ్రీనరీ సుందరీకరణ తదితర పనులను మరింత వేగవంతం చేసి పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్లు కె.కన్హమోహన్, జావీద్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులను పరిశీలించిన ఎంఎల్‌ఎ, మేయర్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు, యువకుల పాత్ర అధికంగా ఉందని మేయర్ రాయన భాగ్యలక్ష్మి తెలిపారు. సోమవారం 50వ డివిజన్ మహంతిపురంలోని శ్రీ పొట్టి శ్రీరాములు ఇంజినీరింగ్ కళాశాల వద్ద నుంచి శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు, మేయర్ భాగ్యలక్ష్మి పర్యటించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీటి సరఫరా, ప్రధాన, అంతర్గత రోడ్లపై పారిశుధ్య నిర్వహణ, సైడ్ డ్రెయిన్లలో మురుగునీటి పారుదలను పర్యవేక్షించి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. రోడ్లపై నీటి నిల్వలు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. చెత్తను డ్రైనేజీల్లో వేయకుండా తడి పొడి– చెత్తను వేర్వేరుగా ప్రజలు ఇచ్చేలా చూడాలన్నారు. ఈపర్యటనలో 51వ డివిజన్ కార్పొరేటర్ మరుపిళ్ల రాజేష్, విఎంసి అధికారులు, వైసిపి ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు గిడుగు రామమూర్తి జయంతి సభ

ప్రజాశక్తి - విజయవాడ

గవర్నరుపేట రాఘవయ్యపార్కు సమీపంలోని బాలోత్సవ భవనం గ్రౌండ్ ఫ్లోరులో మంగళవారం ఉదయం 10.30 గంటలకు తెలుగు భాషా వైతాళికుడు గిడుగు వెంకట రామమూర్తి 160వ జయంతి కార్యక్రమం జరుగుతుందని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం (ఎంబివికె) ఒక ప్రకటనలో తెలిపింది. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తలుగా ప్రముఖ రచయిత్రి వేమారి సత్యవతి, ఎంబివికె ట్రస్ట్ చైర్మన్ పి.మధు పాల్గొంటారని తెలిపింది.

వేలం ప్రకటన
మహారాజ శ్రీ నందిగామ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
Ep No. 2/2015 in O. S. No. 92/2013
Between:-
అనంతుల రాఘవ కృష్ణారావు, తండ్రి నాగభూషణం, R/o నందిగామ, నందిగామ మండలం, ఎన్టీఆర్ జిల్లా ... డిక్రీ హోల్డర్
మరియు
1.షేక్ ఆదాం అలియాస్ ఎం.డి.ఆదాం (డెడ్)
2.షేక్ ఫాతీ మున్నీస భర్త షేక్ ఆదాం అలియాస్ ఎం.డి.ఆదాం, నందిగామ, ఎన్టీఆర్ జిల్లా.
3.షేక్ గౌసియా భర్త షేక్ జాన్ పాషా, కోనాయపాలెం గ్రామం, చందర్లపాడు మండలం ఎన్టీఆర్ జిల్లా,
4.షేక్ అక్తరున్నేసా భర్త షేక్ సుభాని R/o. బెల్లంకొండ గ్రామం మండలం గుంటూరు జిల్లా ...జెడిఆర్స్
పై నెంబరు ఇపి షెడ్యూలు దాఖల జెడిఆర్స్ తాలుకు స్థిరాస్తిని ఈ నెంబర్ డిక్రీ బాకీ క్రింద జప్తు కాబడి వేలం వేయవలసిన స్థిరాస్తిని ది .15-9-2023వ తేదీన ఉదయం 10.30 ని.లకు నుండి సాయంత్రం గం. 5-00 ల మధ్య పై కోర్టు వారి ఎదుట వేలం జరిపించుటకు వాయిదా వేసి యున్నారు. సదరు వేలంలో పాల్గొనదలచిన వారు వేలము షెడ్యూలు ను పరతులను, పైకోర్టు వారి వద్ద తెలుసుకుని వేలంలో పాల్గొన పాడుకోవచ్చును.
షెడ్యూలు ఆస్తి వివరము:
ఎన్టీఆర్ జిల్లా , నందిగామ సబ్ రిజిష్టారు వారు యిలాకా, నందిగామ మండలం నందిగామ పట్టణ పరిధిలోని నందిగామ పట్టణ తాలుకా ఆర్. ఎస్. నెం 534 రు. య.1.08 సెంట్లు మంజుమల్లె డోర్ నెం. 13-178 , దక్షిణ భాగం కు హద్దులు.
తూర్పు: మురుగు కాలువ దక్షిణం: కోట రాజారావు గారి ఇల్లు పడమర:బజారు ఉత్తరం: షేక్ ఉస్మాన్ అలియాస్ ఎండి. ఉస్మాన్ ఆలీ 'బి'
షెడ్యూలు వాటా ఈ హద్దుల మధ్యస్థ మైన చ. గ. 72.6 లు ఇందులో ఉన్న ఇల్లు
వాయిదా తేదీ:ది. 15-9-2023
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
నందిగామ,
ది. 19-8-2023
ఇట్లు
చావలి సాంబశివరావు,
డిహెచ్ఆర్ తరఫు న్యాయవాది,
నందిగామ.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT VUYYURU
E.P. NO. 08/2019 IN O.S. NO. 1139/2007
Between:
Manepalli Venkata Saraswathi ... DHR
And
Alla Srinivasa Reddy .... JDR
To,
Alla Srinivasa Reddy, S/o Subba Reddy, Resident of Bhadrirajupalem village & Post Thotlavalluru Mandal, Krishna District.
పై నెంబరు ఇ.పి. నెం. 08/2019లో జెడిఆర్ అయిన మీకు నోటీసు నిమిత్తం ది.20-10-2023వ తేదీన వాయిదా అయివున్నది. కావున మీరు ది.20-10-2023వ తేదీన ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, లేక వారి వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టువారి యెదుట హాజరు కావలసినదిగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేదీ:20-10-2023
ఉయ్యూరు
ది.25-8-2023
ఇట్లు
టి.చంటిబాబు,
అడ్వకేట్ అండ్ నోటరీ,
కాటూరు రోడ్డు, ఉయ్యూరు.
కృష్ణాజిల్లా. సెల్ : 9393534130

త్వరలో శ్రీ దుర్గామల్లేశ్వర భక్తి ఛానల్

దుర్గగుడి చైర్మన్ కర్నాటి రాంబాబు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : తిరుమల తిరుపతి దేవస్థానం దేవస్థానం ఎస్‌విబిఎస్ ఛానల్ తరహాలో త్వరలో దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం ఇంద్రకీలాద్రి దుర్గగుడి ఆధ్వర్యంలో 'శ్రీ దుర్గామల్లేశ్వర భక్తి' ఛానల్ అందుబాటులో తీసుకువస్తామని దుర్గగుడి పాలకవర్గ చైర్మన్ కర్నాటి రాంబాబు తెలిపారు. వన్‌టౌన్ బ్రాహ్మణ వీధిలోని జమ్మిదొడ్డిలోని మీటింగ్ హాలులో సోమవారం పాలకవర్గ సమావేశం జరిగింది. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో చైర్మన్ కర్నాటి రాంబాబు మాట్లాడుతూ అమ్మవారి దర్శనానికి దేశం, రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుండి వచ్చే యాత్రికులు, భక్తులు వివిధ సేవల్లో పాల్గొంటారని. వారు చూసుకునే విధంగా తెలుగుతో యూ ట్యూబ్ చానల్, సోషల్ మీడియా ద్వారా తెలియజేస్తామన్నారు.

మహారాజశ్రీ మోటార్ యాక్సిడెంట్స్ క్లయిమ్స్ ట్రిబ్యునల్ (ప్రిన్సిపల్ జిల్లా జడ్జి) వారి కోర్టు ఖమ్మం
MATOP No.233/2023
బిట్వీన్:
1)జబ్బారు వెంకటేశ్వర రావు ...క్లయిమ్ పిటీషనర్
మరియు
1)నీలపాల శ్రీను మరియు ఇతరులు ...రెస్పాండెంట్స్
నోటీసు
R1- నీలపాల శ్రీను తండ్రి:శివాజీ, వయస్సు: 38 సం॥, వృత్తి: డ్రైవర్ ఆఫ్ మారుతి స్విఫ్ట్ డిజైర్ బేరింగ్ నెం.AP39HH4647 నివాసం. ఇం.నెం.2-72, ద్రోణదుల వారి వీధి, గుడివాడ, కృష్ణాజిల్లా-521301, ఆంధ్రప్రదేశ్.
R2- నీలపాల శివాజీ, తండ్రి:తిరుపతయ్య, వయసు: మేజర్, వృత్తి:ఓనర్ ఆఫ్ మారుతి స్విఫ్ట్ డిజైర్ బేరింగ్ నెం.AP39HH4647 నివాసం. ఇం.నెం.2-72, ద్రోణదుల వారి వీధి, గుడివాడ, కృష్ణాజిల్లా-521301, ఆంధ్రప్రదేశ్.
పైన తెలిపిన వాది, రెస్పాండెంట్ నెం. 1 & 2 అయిన మీపై మోటార్ వాహన ప్రమాద నష్టపరిహారం కోరుతూ పైన తెలిపిన కోర్టు వారి ఎదుట MATOP దావాను దాఖలు చేసియున్నారు. ఇట్టి దావా ది. 29-09-2023న వాయిదా ఉన్నది. మీరు స్వయంగా గాని లేక న్యాయవాది ద్వారా గాని ది.29-09-2023 న ఉ॥గం.10-30 ని॥లకు పైన తెలిపిన కోర్టు వారి ఎదుట హాజరు కాగలరు. లేని యెడల కేసు మీ పరోక్షమున విచారించెదరు.
//కోర్టు వారి అనుమతితో//
తుమ్మూరు కృష్ణారావు,
న్యాయవాది, ఖమ్మం,
సెల్:9959583995

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం.567/2022
బ్యాంక్ ఆఫ్ బరోడా (విజయ బ్యాంక్) రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచి మేనేజర్, బేస్తవారిపేట బ్రాంచి .... వాది
వర్సెస్
1) గంగారపు లక్ష్మీ
2) తోట ఈశ్వరయ్య .... ప్రతివాదులు
టు,
తోట ఈశ్వరయ్య తండ్రి పాపయ్య ...2వ ప్రతివాది వయస్సు సుమారు 42సం॥లు, హిందు,
నివాసం: గొల్లపూడి, క్రిష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్.
పై నెంబరు దావాలోని వాది నీ నుండి దావా బాకీ మొత్తము వగైరాలు రాగోరి దావాను దాఖలు చేసియున్నారు. సదరు దావాలో నీకేమైన అక్షేపణలు ఉన్న యెడల నీవు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో తేది:06.09.2023న ఉదయం 10:30ని॥లకు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకోవలయును. లేనిచో నీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.
// శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు //
గిద్దలూరు
తేది:28-08-2023 శ్రీ పురాణం సుబ్రమణ్యం
శ్రీ తురగా ఈశ్వర అంజనికుమార్
వాదిపరం అడ్వకేట్స్
గిద్దలూరు.
సెల్ నెం.9866882586

అజయ్‌కుమార్ కుటుంబానికి న్యాయం చేయాలి

మొదటిపేజీ తరువాయి

మృతదేహం వద్ద నిరసన తెలుపుతున్న దృశ్యం

కార్యదర్శులు కె.దుర్గారావు, ఎం.వి.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అజయ్ కుమార్ కుటుంబానికి న్యాయం చేయాలి : సిఐటియు

మెడికల్ రిప్ అజయ్ కుమార్ కుటుంబాన్ని ఆదుకోవాలని సిఐటియు సెంట్రల్ సిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.దుర్గారావు, ఎం.వి.సుధాకర్ డిమాండ్ చేశారు. ఫార్మా కంపెనీల్లో యాజమాన్యాల వేధింపులు పెరుగుతున్నాయని, మెడికల్ రిప్రజెంటేటివ్‌లు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, దీనికి ప్రత్యక్ష నిదర్శనం అజయ్ కుమార్ మరణమేనని వారు పేర్కొన్నారు. యాజమాన్యం స్పందించకుంటే ఆ కంపెనీ రిప్రెసెంటేటివ్లతో దేశవ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద సిపిఎం వినూత్న నిరసన

విద్యుత్ రంగాన్ని కట్టబెట్టడానికి కేంద్రంలోని మోడీ సర్కార్ నిసిగ్గుగా ప్రయత్నిస్తోందన్నారు. రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం కేంద్రానికి దాసోహమంటూ విద్యుత్ రంగాన్ని సర్వనాశనం చేస్తోందన్నారు. గతంలో టిడిపి విధానాలను విమర్శించిన వైసిపి ప్రభుత్వం నేడు అదే విద్యుత్ సంస్కరణల బాటలో ప్రయాణించటం సిగ్గుచేటన్నారు. గతంలో వాడుకున్న విద్యుత్‌కు నేడు సర్దుబాటు ఛార్జీలు వసూలు చేయటం దారుణమన్నారన్నారు. స్మార్ట్ మీటర్ల కొనుగోలులో భారీ కుంభకోణం చోటు చేసుకుందన్నారు. ఈ విధానాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు, ప్రజలకు ఉరితాళ్లు బిగిస్తున్నాయని విమర్శించారు. ఈ విధానాలను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణారావు, నాయకులు సిహెచ్ శ్రీనివాస్, పీర్ సాహెబ్, నిజాముద్దీన్, సాంబిరెడ్డి, ఏం.బాబురావు, ప్రభుదాస్, సుందరరామరాజు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు సాయం

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డ పంచాయతీ పరిధిలోని భారతీయ ఆస్పటల్ సమీపంలో శనివారం ఉదయం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల పూరీలు దగ్ధం కాక సర్వస్వం కోల్పోయిన బాధితులకు సోమవారం చైల్డ్ హుడ్ గ్రూపు మిత్ర బందం బాధితులను పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి 25 కేజీల బియ్యం నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రూప్ అడ్మిన్ లీలా కృష్ణ, అన్నపరెడ్డి కష్ణ మోపిదేవి శ్రీనివాసరావు, బండే శ్రీనివాసరావు పాల్గొన్నారు. అదే విధంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో 14 రకాల వంట పాత్రలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎల్‌విఎస్ రామకృష్ణ, సొసైటీ చైర్మన్ వంగర శేషగిరిరావు, తుంగల వెంకటగిరి, కోడూరు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణం

ప్రజాశక్తి పెదపారుపూడి: మండలంలోని మహేశ్వరపురం గ్రామంలో సిబి ఎం చర్చ్ రోడ్డు నుండి పెదపూడి కాంతారావు ఇంటి వరకు ఎమ్మెల్యే నిధులతో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. గ్రామ సర్పంచ్ జువ్వనపూడి రాజు, గురువిందగుంట ఎంపీటీసీ వేమూరి మోహన్ ఇటీవల సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన ఆయన వెంటనే నిధులను మంజూరు చేశారు.

జ్యూయలరీ షాపులో చోరీ

ప్రజాశక్తి-ఉయ్యూరు: బంగారు ఆభరణాలు కొనేసాకుతో వచ్చి యజమానిని మాటల్లో పెట్టి బంగారు ఆభరణాలు తీసుకుపోయిన సంఘటన సోమవారం ఉయ్యూరులో చోటుచేసుకుంది. పట్టణ పోలీసులు వివరాల ప్రకారం స్థానిక ధనలక్ష్మీ జ్యూయలరీ షాపులో చిన్నపిల్లల లాకెట్లు చూపిస్తుండగా అదికాదు ఇది కాదు అంటూ ఆమెను మాటల్లో పెట్టి సుమారు 80 గ్రాముల చిన్న పిల్లల లాకెట్లు, ఉంగరాలు మాయం చేసి తీసుకుపోయాడు. మోసగాడు వెళ్లిపోయిన అనంతరం ఆభరణాల ప్యాకెట్లు చూసుకోగా కొన్ని కన్పించక పోవడంతో యజమాని కంతేటి జయలలిత పోలీసులకు ఫిర్యాదు చేసింది. కంకిపాడు సీఐ శ్రీనివాసరావు, పట్టణ ఎస్సై సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్లూస్ టీంను రప్పించి వేలిముద్రలు సేకరించి కేసు నమోదుచేసుకుని సీసీ పుటేజి ఆధారంగా నిందితుని కోసం గాలిస్తున్నారు.

సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించాలి : ఎస్‌పి

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: ప్రజల సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కారం చేయాలనే దక్పథంతో స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నాము జిల్లా ఎస్పీ పి జాషువా అన్నారు. స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి ప్రజలు ఫిర్యాదులు చేయగా, ఫిర్యాదులను ఎస్పీ స్వయంగా స్వీకరించి చట్టపరిధిలో నిర్ణీత సమయంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. స్పందనలో మొత్తం 38 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సమస్యను ఒక ప్రత్యేక కోణంలో నిశితంగా గమనించాలని, సమస్య పరిష్కారానికి తగిన సమయంలో చట్టపరమైన చర్యలు తీసుకొని పోలీసులపై నమ్మకాన్ని పెంపొందించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు న్యాయం చేసేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లవేళలా సిద్ధంగా ఉండాలన్నారు.

శ్మశానవాటికకు భూమి కేటాయించాలి

స్పందనలో సిపిఎం, కెవిపిఎస్ వినతి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ఉయ్యూరు మండలం బోళ్లపాడు గ్రామం దళితులకు గత 40 సంవత్సరాల నుంచి స్మశాన భూమి లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని కాబట్టి వెంటనే శ్మశానవాటికకు భూమి కేటాయించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం, కెవిపిఎస్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ అపరాజిత సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు సిహెచ్ రాజేష్ మాట్లాడుతూ జిల్లాలో అనేక గ్రామాల్లో దళితులకు స్మశాన భూమి లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని అనేక గ్రామాల్లో కాలువగట్ల పక్కన రోడ్ల పక్కన వర్షంలో ఇబ్బందులు పడుతూ 76 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో కనీసం స్మశానం లేని దుస్థితి ఈరోజు జిల్లాలో ఉందన్నారు. ప్రభుత్వాలు ఎన్ని వచ్చినప్పటికీ తరతరాలుగా సమస్య పరిష్కారం కావడం లేదన్నారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న 1235 జిఒ అమలు చేయట్లేదని వెంటనే అన్ని గ్రామాల్లో జిల్లా వ్యాప్తంగా సర్వే చేసి భూములు లేనటువంటి దళితపేటలో శ్మశాన భూమి కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే అనేకసార్లు ప్రభుత్వ అధికారులను స్థానిక ఎమ్మార్వో ఆర్డీవోని కలవడం జరిగిందని అయినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదన్నారు.కాబట్టి ఇప్పటి కైన అధికారులు స్పందించి వెంటనే భూములు కేటాయించాలని లేనియెడల జిల్లా వ్యాప్తంగా దళిత సంఘాలని ప్రజా సంఘాల్ని కలిసి వచ్చే పార్టీల్ని కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ బోళ్లపాడు నాయకులు సురేష్, తిరుపతయ్య, సిపిఎం ఉయ్యూరు నగర కార్యదర్శి బి.రాజేష్ పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం, కెవిపిఎస్ నాయకులు

ముగిసిన సబ్‌జోన్ ఆటల పోటీలు

ప్రజాశక్తి-అవనిగడ్డ: హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని నిర్వహించే జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా చల్లపల్లి సబ్ జోన్ వ్యాయామ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో శనివారం, సోమవారం నిర్వహించిన ఆటలు పోటీలు ముగిశాయి. సోమవారం సబ్ జూనియర్ విభాగాలలో చెస్ పోటీలు నిర్వహించగా అండర్ 14 బాలుర విభాగంలో పులిగడ్డ ఏపీ ఆర్ఎస్‌కు చెందిన వి.వినయ్ విన్నర్‌గా నిలవగా అవనిగడ్డ ఉన్నత పాఠశాలకు చెందిన ఏ జైదీప్ రన్నర్‌గా నిలిచాడు. అండర్ 14 బాలికల విభాగంలో నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు చెందిన ఏ మన్విత విన్నర్‌గా నిలవగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఎం లస్విని రన్నర్‌గా నిలిచింది. అండర్ 17 బాలుర విభాగంలో నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కి చెందిన కే కష్ణమోహన్ విన్నర్‌గా, ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన సాయికృష్ణ రన్నర్‌గా నిలిచారు. అండర్ 17 బాలికల విభాగంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన వి.భాగ్యశ్రీ విన్నర్‌గా, ఎస్ హర్షిత రన్నర్‌గా నిలిచింది. అలాగే వివిధ ఆటల పోటీల్లో విజేతలకు మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే రమేష్‌బాబు చేతుల మీదుగా బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలను చల్లపల్లి సబ్‌జోన్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కోసూరి పూర్ణ, గరికపాటి మారుతి ఆధ్వర్యంలో నిర్వహించారు.

అండర్ పాస్ పనుల్లో జాప్యం తగదు : రవీంద్ర

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

మచిలీపట్నం మండలం సుల్తానగరం 216 అండర్ పాస్ నెంబర్ 85 నిర్మాణ పనుల జాప్యంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్న నేపథ్యంలో స్థానిక టిడిపి నాయకులు, ప్రజలు గత ఆరు రోజులుగా నిరాహార దీక్ష చేయడంతో వారికి సంఘీభావంగా సోమవారం నిరాహార దీక్షలో మాజీ మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. దీక్ష శిబిరం నుంచి జిల్లా కలెక్టర్‌ను ఫోన్‌లో సంప్రదించి తక్షణమే రోడ్ పనులు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ 216 ప్రాజెక్ట్ మేనేజర్ ని ఫోన్లో సంప్రదించి రోడ్డు పనులు పూర్తయి రెండు సంవత్సరాలు అయినా అండర్ ప్లస్ పనులు ఇప్పటివరకు పూర్తి చేయటంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామస్తులంటే అంత నిర్లక్ష్యమా మీకు అని ప్రశ్నించారు. రోడ్ హైట్ చేయాలని ఎన్నోసార్లు వేడుకున్నా పట్టించుకోకుండా కనీసం రోడ్డుకు పనులు కూడా పూర్తి చేయలేదు. తక్షణమే రోడ్డు పనులు ప్రారంభించకపోతే రేపటి నుంచి 216 రోడ్డుపై స్వయాన రోడ్లపై బైఠాయిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ పార్టీ అధ్యక్షుడు కుంచే నాని, గ్రామ అధ్యక్షుడు చిట్టి బొమ్మ వనరాజు వేముల శివాజీ, ఈడే వెంకట దాసు, రాయిన శివ, అబ్దుల్ ఖదీర్, బెజవాడ శ్రీకాంత్, వడుపు నాగేశ్వరరావు, ఈడే వెంకటరత్నం పాల్గొన్నారు.

మద్దతు తెలుపుతున్న కొల్లు రవీంద్ర

నూరు శాతం జిఇఆర్ సాధనకు కృషి : కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): కృష్ణాజిల్లాలో జిఇఆర్ సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ సోమవారం కలెక్టరేట్లో ఎంఈఓ లతో సమావేశం నిర్వహించి జిల్లాలో వాలంటీర్ ఎడ్యుకేషన్ సర్వే, నూరు శాతం జి ఈ ఆర్ సాధనలో సమస్యల ఎంఈఓ లతో సమగ్రంగా సమీక్షించారు. జిల్లాలో గల 508 సచివాలయాల పరిధిలో చేపట్టిన వాలంటీర్ ఎడ్యుకేషన్ సర్వే 98 శాతం పూర్తయింది అన్నారు. గ్రామ వార్డు సచివాలయాల పరిధిలో నిర్వహించిన హౌస్ హోల్డ్ సర్వేలో 5-18 సం మధ్య వయసు గల 2.01లక్షల మంది విద్యార్థులను గుర్తించినట్లు తెలిపారు. ఈ డేటా స్కూలు/ కాలేజీ/ స్టూడెంట్ ఇన్ఫర్మేషన్ ఎడ్యుకేషన్ డేటాతో అనుసంధానించినట్లు తెలిపారు. తద్వారా గుర్తించిన డ్రాపవుట్స్ ను గుర్తించి తిరిగి పాఠశాలల్లో/ కళాశాలలో చేర్పించడం ద్వారా జిల్లాలో నూరు శాతం జీ ఈ ఆర్ సాధనకు కషి చేస్తున్నట్లు తెలిపారు. ఇది ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమం అన్నారు. నూరు శాతం జీ ఈ ఆర్ సాధనలో జిల్లా కలెక్టర్ నుండి వాలంటీర్ స్థాయి వరకు భాగస్వామ్యం కావాలన్నారు. కాబట్టి విద్యాశాఖ అధికారులు ఎంఈఓ లు, ఎంపీడీవోలు, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు, వాలంటీర్లు తమ తమ పరిధిలో నూరు శాతం జీఈ ఆర్ సాధనకు కషి చేయాలన్నారు. ప్రతి విద్యార్థి పాఠశాలలో ఉండాలి, 15 సంవత్సరాలు దాటిన వారిని ఓపెన్ స్కూల్లో చేర్చాలి ఇదే మన లక్ష్యం కావాలన్నారు. నేటికు జిల్లాలో 966 సిస్టం డ్రాప్ అవుట్స్, 1862 స్కూల్ డ్రాప్ అవుట్స్ గా ఉన్నారని అన్నారు. ప్రతి మండలంలో సచివాలయ/వాలంటీర్ క్లస్టర్ పరిధిలో డ్రాపవుట్స్ ఎక్కడెక్కడ ఉన్నారు ఏం చదువుతున్నారు ఈ సర్వేలో సమస్యలు ఎంఈఓ లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జెసి డాక్టర్ అపరాజిత సింగ్, డీఈవో తహెరా సుల్తానా పాల్గొన్నారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు

యూనియన్ బ్యాంకు రీజియన్ హెడ్ వెంకట్రావు

ప్రజాశక్తి-ఉయ్యూరు: ఉయ్యూరులో 70 సంవత్సరాల క్రితం వ్యవసాయదారుల ప్రయోజనాల పరిరక్షణార్థం ప్రారంభించ బడిన యూనియన్ బ్యాంక్ దినదిన ప్రవర్ధమానమై లక్షకుపైగా ఖాతా దారులతో 200 కోట్ల రూపాయల వ్యాపారం చేస్తూ ఖాతాదారుల సేవలో పురోగమిస్తుందని బ్యాంక్ మచిలీపట్నం రీజియన్ హెడ్ కె.వెంకట్రావు అన్నారు. స్థానిక బ్రాంచిలో సోమవారం కస్టమర్స్ అవుట్ రీచ్ కార్యక్రమంలో ఆయన పాల్గొని ఖాతాదారులకు బ్యాంకు అందిస్తున్న మెరుగైన సేవలు వివరించారు. సులభ వడ్డీతో అతితక్కువ సమయంలో బంగారు వస్తువులపై రుణాలిస్తున్నామన్నారు. ఎస్ఎంఈ, గృహరుణాలు, విద్యా రుణాలు, ముద్రా రుణాలు, డ్వాక్రా రుణాలిస్తున్నట్టు తెలిపారు. జిల్లాలో అధిక సంఖ్యలో బ్యాంకు శాఖలున్నా బ్యాంకుగా ఖాతాదారులు సత్వరం నాణ్యమైన సేవలందిస్తున్నామని పేర్కొన్నారు. స్థానిక బ్రాంచిలో ఖాతాదారులకు లభిస్తున్న సేవలు, రుణాల వివరా బ్రాంచ్ మేనేజర్ పి.జయరాం తెలియజేశారు. పామర్రు, వీరంకిలాకు, యలమర్రు, కష్ణాపురం, కాటూరు, తోట్లవల్లూరు శాఖల మేనేజర్లు, ఎంఎల్పి హెడ్ చీఫ్ మేనేజర్ పరమేశ్వరరావు, ఆర్ఎల్పి హెడ్ హిమబిందు, బ్రాంచ్ హెడ్ క్యాషియర్ ఎంవిఎస్ మూర్తి, ఖాతాదారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వెంకట్రావు

డ్రెయినేజీ ఏర్పాటుకు వినతి

ప్రజాశక్తి-చల్లపల్లి: మురుగునీరు పోయేందుకు రోడ్డు కిరువైపులా డ్రెయినేజీలు తవ్వించాలని గ్రామానికి చెందిన ఉప్పు సుబ్బారావు, కోరుకొండ వెంకయ్య, ఉప్పు వెంకటేశ్వరరావులు సోమవారం మచిలీపట్నం స్పందనలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా రోడ్లపై నీరు వచ్చి గుంతలు ఏర్పడి నీరు నిలవ ఉండటంతో దోమలకు నిలయంగా మారి రోగాల బారిన పడుతున్నామని ఘంటసాల రోడ్ నివాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపాటి వర్షానికి రోడ్డుపై మోకాళ్ళ లోతు నీరు నిల్వ ఉండటంతోనీరు స్థానికులతో పాటు వాహన చోదకులు సైతం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

రాష్ట్రంలో సుపరిపాలన : సింహాద్రి

ప్రజాశక్తి-ఘంటసాల: సీఎం జగన్ నాయకత్వంలో పేదలకు సుపరిపాలన అందిస్తున్నట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. ఘంటసాల మండలం శ్రీకాకుళంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే రమేష్ బాబు ఇంటింటికి వెళ్ళి సంక్షేమ పథకాలు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో ఎదురుమొండి బ్రిడ్జి, కోడూరు రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తుమ్మల మురళీకష్ణ, ఘంటసాల మార్కెట్ కమిటీ ఛైర్మన్ వేమూరి వెంకట్రావు, వైస్ ఎంపీపీ కుంపటి నాగేంద్రబాబు, తెలుగురావుపాలెం సర్పంచ్ రాచూరి ప్రసాద్ బాబు, కొడాలి, శ్రీకాకుళం పీఏసీఎస్ చైర్మన్లు తాతినేని వెంకట కష్ణారావు, యడ్లపల్లి బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణకు జాతీయ సేవారత్న పురస్కారం

ప్రజాశక్తి-గుడివాడ: గుడివాడ ప్రజల కోసం అనేక సేవలు అందించిన డాక్టర్ మాచర్ల రామకృష్ణ (ఆర్‌కె)కు జాతీయ సేవా రత్న పురస్కారాన్ని అందజేశారు. ఆదివారం రాత్రి గుంటూరులో అఖిలభారత కె.బి.ఆర్ పౌండేషన్, ఎన్జీవోస్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆర్.కెకు జాతీయ సేవా రత్న పురస్కారాన్ని అందజేశారు. ఆర్‌కె సేవారత్న పురస్కారం అందుకున్న సందర్భంగా సోమవారం పట్టణంలోని పలువురు అభినందించారు. ఈ సందర్భంగా ఆర్.కె మాట్లాడుతూ సమాజమే దేవాలయంగా భావిస్తూ దేశానికి సమాజానికి పనిచేయడమే మా ఆర్కే వారియర్స్ లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఈ అవార్డులు రావడానికి కారణం మా స్ఫూర్తి ప్రధాత జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ అని అలాంటి నాయకులకి మేము కార్యకర్తలుగా పని చేయడం మా అదష్టంగా భావిస్తున్నామన్నారు.

పురస్కారం అందుకుంటున్న ఆర్‌కె

గోల్డ్ డ్రాప్ నూతన ఉత్పత్తుల ఆవిష్కరణ

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : వినియోగదారుల సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని గోల్డ్‌డ్రాప్ వంటనూనె ఒక లీటర్ పెట్ బాటిల్‌ను మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు సంస్థ సేల్స్ అండ్ మార్కెటింగ్ డైరెక్టర్ మితేష్ కుమార్ తెలిపారు. నగరంలోని గోల్డ్ డ్రాప్‌సంస్థ కార్యాలయంలో నూతను ఉత్పత్తుల పరిచయం చేశారు. ఈసందర్భంగా మితేష్ మాట్లాడుతూ వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎప్పటికపుడు నూతన ఉత్పత్తులను తీసుకువస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే గోల్డ్ డ్రాప్ నూనె ఒక లీటర్ పెట్ బాటిల్‌ను తీసుకువచ్చామని సౌకర్యవంతమైన ప్యాకింగ్‌లో రూపొందించినట్లు తెలిపారు. ట్యాంపర్ ప్రూఫ్ సీల్స్‌లో అందిస్తున్నామని తెలిపారు. స్వచ్ఛమైన నూనెను అందించడంలో గోల్డ్ డ్రాప్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.

ఉద్యోగం ఇప్పించాలని వినతి

ప్రజాశక్తి - విజయవాడ : సర్కిల్-3 పరిధిలో యుజిడి పని చేస్తూ తన భర్త మేడ మాణిక్యాలరావు గత నెల 17న మృతి చెందాడని, తనకు ఎటువంటి ఆధారం లేదని, పరిహారంతో పాటు ఇల్లు, ఉద్యోగం ఇవ్వాలని కోరుతూ సదరు బాధితురాలు యశోద నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు సోమవారం స్పందనలో వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఇంజనీరింగ్ విభాగం సర్కిల్ -3 ఎఇఎస్ (డబ్ల్యుఎస్) సెక్షన్‌లో ఔట్ సోర్సింగ్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వర్కర్‌గా పని చేస్తున్న తన భర్త మేడ మాణిక్యాలరావు, బాడవపేట జక్రయ్య వీధిలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజి పని చేస్తున్న సమయంలో ఊపిరాడక మృతి చెందాడని అన్నారు. దీంతో తన కుటుంబం జీవనాధారం కోల్పోయిందని పేర్కొన్నారు. దీనిపై కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు బాధితురాలు తెలిపారు.

సరికొత్త టయోటా రూమియన్ బుకింగ్స్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : టయోట కిర్లోస్కర్ మోటార్, అధికారికంగా రూమియన్ కార్ల బుకింగ్‌లను ప్రారంభించినట్లు సంస్థ ప్రతినిధి కె.ఎస్.కుమార్ తెలిపారు. నగరంలోని మోటార్స్ కంపెనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలియచేశారు. బుకింగ్‌తో పాటు సరికొత్త ఆఫర్లను కూడా ప్రకటించినట్లు తెలిపారు. ఆరు గ్రేడ్‌లలో రూమియన్ కార్లను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. పూర్తి సౌకర్యవంతంగా అద్భుతమైన ఇంధన సామర్థ్యం, ఆకర్షణీయమైన రూపంలో తీసుకువచ్చినట్లు తెలిపారు. టికెఎం కారు ఎక్స్ షోరూమ్ ధరలలో రు. 10.29 లక్షల నుండి రు. 13.68 లక్షల వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.

ఆటమ్ వింటర్ కలెక్షన్స్ సేల్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రముఖ ఫ్యాషన్ హబ్ లైఫ్ స్టైల్ సంస్థ తాజాగా ఆటమ్ వింటర్ కలెక్షన్స్‌ను ఆవిష్కరించినట్లు లైఫ్ స్టైల్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ రోహిణి తెలిపారు. నగరంలోని లైఫ్ స్టైల్ షోరూమ్ నందు ఏర్పాటుచేసిన సమావేశంలో సోమవారం వివరాలను తెలియచేశారు. వినియోగదారులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఆటమ్ వింటర్ కలెక్షన్స్‌ను తీసుకువచ్చినట్లు తెలిపారు. అసమానమైన శైలి, అధునాతనతతో కూడిన డిజైన్లతో కూడిన వస్త్రాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. దుస్తులను కొనుగోలు చేసే ప్రతి ఒక్కరికీ తమకు ఇష్టమైన రీతిలో ఆఫర్లను కూడా అందిస్తున్నామని తెలిపారు. రానున్న కాలంలో ఇంకా సరికొత్త కలెక్షన్స్‌ను తీసుకురానున్నట్లు తెలిపారు.

ఇసుక అక్రమ దోపిడీపై నిరసన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: ప్రకృతి సంపద అయిన ఇసుకను దోచుకుంటున్న ఈ ప్రభుత్వ దోపిడీ విధానాలపై సోమవారం మండలంలోని అనుమంచిపల్లి గ్రామ పరిధిలో అక్రమంగా నిల్వచేసిన ఇసుక గుట్టల వద్ద టిడిపి మండల పార్టీ ఆధ్వర్యంలో "సత్యాగ్రహ దీక్ష" ఏర్పాటు చేశారు. చిల్లకల్లు పోలీసులు దీక్షా శిబిరాన్ని అడ్డుకొని ఇసుక గుట్టల నెక్కిన తెలుగుదేశం పార్టీ వారిని బలవంతంగా అరెస్టు చేసి చిల్లకల్లు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరస్టయిన వారిలో టిడిపి మండల అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు దొంత చిన్న, రాష్ట్ర అంగన్వాడీ అధ్యక్షురాలు ఆచంట సునీత, రాష్ట్ర పంచాయతీ రాజు గ్రీవెన్స్ సెల్ కో కన్వీనర్ ముల్లంగి రామకష్ణారెడ్డి, జిల్లా అంగన్వాడీ ప్రధాన కార్యదర్శి గద్దె రాజ్యలక్ష్మి, తదితరులున్నారు.

దాసరి కామేశ్వరరావు మెమోరియల్

ఓపెన్ రెజ్లింగ్ ఛాంప్‌గా నున్న జడ్‌పి హైస్కూల్

రెండు మూడు స్థానాలలో ఉంగుటూరు జడ్పీహెచ్, విజయవాడలోని ఎస్‌కేపీవీవీ హిందూ ఉన్నత పాఠశాలలు ....క్రీడలలో పాల్గొనేందుకు విద్యార్థులు ముందుకు రావడంపై ఎన్‌టిఆర్ జిల్లా చీఫ్ కోచ్ అజీజ్ హర్షం

ఛాంపియన్‌షిప్ సాధించినవిద్యార్థులు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : జాతీయ క్రీడా దినోత్సవం (ఆగస్ట్ 29) సందర్భంగా హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకుని దాసరి కామేశ్వరరావు మెమోరియల్ ఓపెన్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌ను విజయవాడ రూరల్‌లోని నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించారు. టోర్నీలో 120 మంది రెజ్లర్లు పాల్గొన్నారు. దాసరి కామేశ్వరరావు స్మారక ఓపెన్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో విజయవాడ రూరల్ మండలం నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 16 బంగారు, 17 రజత పతకాలను సాధించి విజేతగా నిలిచింది. వీరిలో అత్యధిక పతకాలు అండర్-14 కేటగిరీ రెజ్లర్లే సాధించారు. అదేవిధంగా 9 బంగారు, 2 రజతాలతో ఉంగుటూరు (గన్నవరం) జడ్పీహెచ్ ద్వితీయ స్థానం, విజయవాడలోని కొత్తపేటలోని ఎస్‌కెపివివి హిందూ ఉన్నత పాఠశాల 8 బంగారు, 8 వెండి పతకాలతో తతీయ స్థానంలో నిలిచాయి.

టోర్నీ ప్రారంభానికి ముందు ఎన్టీఆర్ జిల్లా చీఫ్ కోచ్ ఎస్‌ఏ అజీజ్, నున్న హైస్కూల్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ ప్రతినిధి, దాత నరెడ్ల సత్యనారాయణరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు వజ్రాల భూపాల్‌రెడ్డి మేజర్ ధ్యాన్‌చంద్, దాసరి కామేశ్వరరావులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ జిల్లా చీఫ్ కోచ్ అజీజ్ మాట్లాడుతూ.. 2వ ప్రపంచయుద్ధానికి ముందు సంవత్సరాల్లో భారత హాకీ జట్టు స్టార్‌గా నిలిచిందని.. 1928, 1932, 1936 ఒలింపిక్స్‌లో భారత్‌కు వరుసగా మూడు స్వర్ణాలు సాధించడంలో ధ్యాన్‌చంద్ కీలకపాత్ర పోషించారన్నారు. నాలుగు దశాబ్దాల తర్వాత, టోక్యో ఒలింపిక్స్ 2020లో భారత పురుషుల హాకీ జట్టు కాంస్య పతకాన్ని గెలుచుకుంది. ఆ తర్వాత జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఎన్‌టిఆర్ జిల్లాలో క్రీడాప్రతిభా అవార్డుగా పేరొందిన ఎస్‌కెపివివి హిందూ హైస్కూల్‌లో పనిచేస్తున్న ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ మద్దినేని వెంకట సత్య ప్రసాద్‌ను చీఫ్ కోచ్ అజీజ్ సన్మానించారు. అలాగే కష్ణాజిల్లాలో అవార్డు సాధించిన ఉంగుటూరు జెడ్పీ హైస్కూల్ ఫిజికల్ డైరెక్టర్‌గా పని చేసిన టి.శ్రీలతను సత్కరించారు. అనంతరం రెజ్లింగ్ పోటీలలో విజేతలు, రన్నరప్‌లుగా నిలిచిన క్రీడాకారులకు ఎస్‌ఎ అజీజ్, పూర్వ విద్యార్థి సంఘం ప్రతినిధి నరెడ్ల సత్యనారాయణరెడ్డి, క్రీడా ప్రతిభా అవార్డు గ్రహీత ఎంవిఎస్ ప్రసాద్ తదితరులు పతకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నున్న హైస్కూల్ ఫిజికల్ డైరెక్టర్లు విజయవర్మ, టి.శ్రీలత, ఉంగుటూరు హైస్కూల్ క్రాంతి కిరణ్, కోచ్‌లు సాయి భార్గవ్ గణేష్, కిరణ్మయి పాల్గొన్నారు.

నేత్రదానం ప్రతి ఒక్కరి బాధ్యత

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : నేత్రదానం ప్రతి ఒక్కరి బాధ్యత అని, దేశంలో నల్లగుడ్డు అంధత్వం ఉన్నవారికి చూపును ప్రసాదించి వారికి నూతన జీవితాన్ని అందించడంలో ప్రతి ఒక్కరూ తోడ్పడాలని జి.ఆర్.కె.పోలవరపు సాంస్కృతిక సమితి అధ్యక్షులు గోళ్ల నారాయణరావు అన్నారు. నేత్రదాన ప్రచార పక్షోత్సవాల సందర్భంగా బెంజిసర్కిల్ వద్ద గల స్వేఛ్ఛా గోరా ఐ బ్యాంక్ ఆధ్వర్యంలో నేత్రదాన అవగాహన ప్రదర్శనశాలను సోమవారం ఏర్పాటుచేశారు. ఈ ప్రదర్శన శాలను ప్రారంభించిన గోళ్ల నారాయణరావు మాట్లాడుతూ మన దేశంలో అంధత్వంలో మగ్గిపోతున్నవారు ఎందరో ఉండగా సమాంజలో రకరకాల మూఢనమ్మకాలు, అపోహలు, నిర్లప్తత కారణంగా నేత్రదానం చేసేవారు చాలా తక్కువ సంఖ్యలో ఉంటున్నారని తెలిపారు. ప్రభుత్వాలు, స్వచ్ఛంధ సంస్థలు కలసికట్టుగా కృషి చేస్తే నల్లగుడ్డు అంధత్వం నివారణ చాలా సులువు అన్నారు. స్వేఛ్ఛా గోరా ఐ బ్యాంక్ దాదాపు 900 మందికి చూపును ప్రసాదించడం ఎంతో ప్రశంసనీయమన్నారు. మంగళవారం నుండి విద్యార్థులకు వరుసగా నేత్రదానంపై వ్యాసరచన, చిత్రలేఖనం, పాటలు, క్విజ్, స్లోగన్, పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివరాలకు 97040 20303ఫోన్ నెంబరును సంప్రదించాలని కోరారు. ఈకార్యక్రమంలో వాసవ్య మహిళా మండలి కార్యదర్శి రశ్మి, డాక్టర్ మారు, నియంత, అడ్వకేట్ బాయన హేరంబకుమార్, ఐ బ్యాంకు మేనేజర్ డి.రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రదర్శనను చూస్తున్నడాక్టర్ సమరం, గోళ్ల నారాయణరావు

ఆహా క్యాంటీన్ ప్రారంభం

ప్రజాశక్తి-అజిత్‌సింగ్‌నగర్ : పట్టణపేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) సహకారంతో విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలోని ఉజ్వల మహిళా సమాఖ్య అజిత్ సింగ్ నగర్ అమెరికన్ హాస్పిటల్ సమీపంలో ఆహా క్యాంటిన్‌ను సోమవారం డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజతో కలిసి ఎమ్మెల్యే మల్లాది విష్ణు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్యకరమైన ఇంటి తరహ ఆహార పదార్దాలను పేదలకు సరసమైన ధరలకు అందించాలనే ఆలోచనతో ఈ ఆహా క్యాంటీన్ ప్రారంబించడం జరిగిందన్నారు. ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహరం తో పాటు మహిళలకు జీవనోపాధి కల్పించడమే లక్ష్యంగా ఆహ కాంటీన్ పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉజ్వల మహిళా సమాఖ్య అఫీస్ బేరర్స్, మెప్మా సిబ్బంది స్వయం సహాయక సంఘ మహిళలు రిసోర్స్ పర్సన్ లు పాల్గొన్నారు.

వినతిపత్రం ఇస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

భూసమస్యలు పరిష్కరించాలని వినతి

పజాశక్తి - తిరువూరు : తిరువూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్న భూ సమస్యలు పరిష్కరించాలని ఎన్టీఆర్ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నాయకులు, కార్మికులు డిమాండ్ చేస్తూ తిరువూరు ఆర్డీవో ఆఫీస్ ముందు ఆందోళన చేశారు. అనంతరం ఎఓ నారాయణకు వినతి పత్రం అందజేశారు. ఈసంద ర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాల్లో భూపంపిణీ కూడా పెట్టి పదో నవరత్నంగా చేర్చి భూపంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పేద ప్రజల సాగు చేసుకుంటున్న భూములకు హక్కు పత్రాలు జారీ చేయాలని, ప్రధానంగా అటవీ, పోరంబోకు, వాగు, సీలింగ్ భూములు, రెవెన్యూ ఫారెస్ట్ భూములకు ప్రభుత్వం సాగుదారులకు పట్టాలివ్వాలని ఆయన డిమాండ్ చేశారు. తిరువూరు డివిజన్ పరిధిలో తిరువూరు, విస్సన్నపేట, ఏ కొండూరు, గంపలగూడెం, రెడ్డిగూడెం మండలాల్లో సుమారుగా వందలాది ఎకరాల భూమిని పేదల సాగు చేసుకుంటున్నారని, వారికి పట్టాలు ఇవ్వాలని అధికారులకు వినతిపత్రం ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు, రైతుసంఘం నాయకులు ఆలీబాబా, జిల్లా అధ్యక్షులు వెంకటరెడ్డి, విస్సన్నపేట సాగుదారులు లాజరస్, రమేష్, ప్రసాద్, కిషోర్, మారయ్య, కనకపూడి రాజు,. విస్సన్నపేట, తెల్లదేవరపల్లి, తాత కుంట్ల, పుట్రెల, మల్లెల, తిరువూరు, వామకుంట్ల, ఎర్రమడు, అనుములంక, సుబ్బాల, ఏ కొండూరు తదితర గ్రామాల నుండి భూ సాగుదారులు పాల్గొన్నారు.

అధికారికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు, కార్మికులు

టీచర్ పోస్టులు భర్తీ చేయాలని వినతి

ప్రజాశక్తి- నందిగామ : చందర్లపాడు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఖాళీగా ఉన్న ఆరు టీచర్ పోస్టులు భర్తీ చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ డిమాండ్ చేశారు. సోమవారం నందిగామ డివైఇఒకి ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు గోపి నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా స్కూల్ మొదలై రెండు నెలలు పైగా అవుతున్నా, నందిగామ నియోజకవర్గం చందర్లపాడు మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరు టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. చందర్లపాడు జిల్లా పరిషత్ స్కూల్లో ఖాళీగా ఉన్న పోస్టులు ఎస్ఎస్-3 పోస్టులు, తెలుగు-2,సోషల్-1 మొత్తం ఆరు ఖాళీగా పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ. నాయకులు హుసేన్ వెంకటేష్ , అశోక్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

త్వరలో గాంధీ సెంటర్ అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి- నందిగామ : గాంధీ సెంటర్‌లో తొలగించిన విగ్రహాలను సముచిత స్థానంలో పెడతామని, విగ్రహాల ఏర్పాటు తర్వాత గాంధీ సెంటర్ నందిగామ పట్టణానికే ఐకానిక్ లా రూపుదిద్దుకుంటుందని ఎంఎల్‌సి మొండితోక అరుణ్ కుమార్ పేర్కొన్నారు. నందిగామ గాంధీ సెంటర్ ను సోమవారం ఎం ఎల్ సి మొండితోక అరుణ్ కుమార్ పరిశీలించారు. లిమ్కా బుక్ ఆఫ్ రికార్డులకెక్కిన గాంధీ విగ్రహాన్ని ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లా బ్రహ్మేశ్వరరావు, నెలకుదిటి శివ నాగేశ్వరరావు, గద్దె రమేష్, రాము పాల్గొన్నారు.

విగ్రహాల ఏర్పాటు సెంటర్

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.